The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూర్పుబజారు, హైదారాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) THURSDAY 10-1-1935 103578	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ పుష్య శు॥ ౬ గురువారము ౭-౪-౪౪ఫ. { సంచిక ౬౭

భగవద్గీతా నాటకము

బిదురు వెంకటశేషయ్యగారు బి. ఏ.

ఇది గీతాజయంతి సందర్భమున హైదరాబాదు బాలికల ఉన్నతపాఠశాలలోని బాలికాసంఘమువారిచే ప్రదర్శింపబడినది.

(ప్రదేశము—కురుక్షేత్రము
రథముపై నర్జునుడును, నొగలపై శ్రీకృష్ణుడును
ప్రవేశించుచున్నారు)

అర్జునుడు: బావా! నీకది యెవరుచెప్పిరి?

శ్రీకృష్ణుడు: ఎవరు గావలయును? మనచారులు లేరా!

అర్జు: ఏమోగాని, కృష్ణా! కౌరవ పాండవయుద్ధమున శోకమ్యము గల్పించుకొనక, తుదకుఁ జూడనైననొల్లక, తీర్థయాత్రనెపమున వెళ్లిపోయిన మాయన్న బలరాముని వలె—నేదో తనకెందుకని—పట్టిపట్టనట్లుండక—పాప! మావృద్ధమహారాజు—మా పెదతండ్రి—యుద్ధవృత్తాంతము నెప్పటికప్పుడుగఁ జెప్పుటకు సంజయుని నియమించుకొనుట విచిత్రముగనే యున్నదికదా! తన పుత్రుల పోరాటము వినవేడుకయయ్యెఁగాఁబోలు!

శ్రీకృ: "రామాయణమంతయు విని రామునికి సీత యేమిగావలె" నన్నట్లున్నది నీకథ! నేను మొదటినుండియుఁ జెప్పుటలేదా నీకు మీ భారతయుద్ధ ప్రక్రియకీ ధృతరాష్ట్రుఁడే మూలకందమని?

అర్జు: అవునా? నాయన పుత్రమోహమనియేనా నీయభిప్రాయము?

శ్రీకృ: ఔను; గాని యామాటయనిన నాకెక్కడిలేని తలనొప్పి, పుత్రమోహమేమి పుత్రమోహము? లేకలేక పుట్టిన బిడ్డయందే మోహమనినఁ జెల్లునుగాని, కడుపార నూర్గురు బిడ్డలుగని, యింకను బుత్రమోహమా? పోని, యుద్ధమేయున్నను, దాను క్షత్రియుఁడే! తాననుపవలసిన క్షత్రియధర్మ మేమికావలసినది? మతిచెడిపోయి రాయబారము సందర్భమున నిన్నమొన్నఁట చేసిన, చిలుకకుఁ జెప్పినట్లు-చెవిలో నూఁదిపోసినట్లు, "మామా! ఈవంశంబునకెల్ల నీవకుదురు; రెండువర్గాలవారి చందంబు లెఱిఁగియుఁ గీడుమేలు తుదిఁజూడకుండగ నసద్భంబారని లోనిపొత్తు చెలిమి, త్రంబున జనస్తుత్యముల్ గావింపందగున్" (తక్కువ) వంటి జీవరత్న చెప్పివచ్చితినే? విన్నాడా మంటి! విన్నచో విదియంతయు నెందులకు?

అర్జు: అందులకే నాకు మఱింత యాశ్చర్యమగుచున్నది, బావా! నీవన్నివిధముల నుద్బోధించుట మాత్రమే కాక, సందర్భానుసారముగ విశ్వరూపమునుగూడఁ బ్రదర్శించి, దృష్టినిఁ బ్రదర్శించి చేయవలసినదంతయుఁ జేసినను, విన్నాయన యిప్పటికిఁ దెలిసికొనలేకపోయెఁగదా!

శ్రీకృ: ఏల తెలిసికొనును? జ్వరగ్రస్తునకుఁ బంచదార విషతుల్యముగదా?

అర్జు: కాని, బావా! పాప! నాయనమాత్ర మేమి చేయఁగలఁడు? దుర్యోధనుఁడింత లోభభూయిష్ఠుఁడు గాకున్నచో—

శ్రీకృ: దుర్యోధనుఁడా? అతనికీరీతిగఁ గాల్చిచ్చినవారెవ్వరు? పుట్టిబుద్ధి తెలిసినదిమొదలు "భూమా భూమా" యని భూజపేసి, యిట్లగుటకుఁ బురికొల్పినవారెవ్వరు? పుత్రపోషణమునఁ దలిదండ్రులిట్లు పూనుకొనిన నింకెవ్వరి నేమనవలయును:

(తెరలో గలకలానంతరము)

శకుని: ఆచార్యా! అటు చూడుఁడు. ద్రుపదపుత్రునిచేఁ బాలితమైన పాండవసైన్యమెంత ప్రబలోత్సాహముగ నున్నదో! మహాసియులగు మీచే—భీష్మునిచే—రక్షింపబడుచున్నను, మనసైన్యము—సంఖ్యలోఁ బదునొకండక్షౌహిణులున్నను—ఎట్లు నిండుదనము లేకున్నదో!

రెండవబాల: దుర్యోధనా! ఇంకను నన్నేమిచేయుమనెదవోయీ? నీకొఱకు మా ప్రాణములనైన ధారపోయుటకు సిద్ధముగ నుంటిమిగదా!

శకుని: [వికటముగనవ్వి] అట్లనిరింకఁ బోయి సేనాధిపత్యము వహించిన భీష్మాచార్యులఁ బరివేష్టించి రక్షింపుఁడు.

రెండవ: నీవిట్టిప్పుడు నేదో భూర్యాల నధిక్షేపించుచుఁ గొంపకు ముప్పుతెచ్చుకొనుచున్నావు—ఇంతకు నోర్మున్న ఫలమేమిటి!

అర్జు: అయ్యో! కృష్ణా! ద్రోణాచార్య నధిక్షేపించి దుర్యోధనుఁడిప్పుడు నిజముగా పాపరాధుఁడే యైనాఁడు సుమా!

కృష్ణ: ఒక్కఁ యిప్పుడేకాదు. పెద్దలవిషయమున వాఁడెప్పుడూనంతే!

అర్జు: అంతఃకలహములే యింతటి యాపదలకు మూలమని యీమూర్ఖుఁడింకను దెలియకున్నాఁడే! తననీచ యపర్ధ్యాపక కిదియేకారణము గాదా?

కృష్ణ: ఔను. చక్కఁగాఁ గనిపెట్టితివి. కాని, "తప్పులెన్నువారు తమతప్పు లెఱుఁగరు" గదా?

[మరల తెరలో]

ఓహో! పాండవసైనికులారా! ఇది యుధిష్ఠిరమహారాజు గారియాజ్ఞ. అందఱును సర్వదాసిద్ధముగ నుండుఁడు. రెండుగడియలలో సేనాధిపతి యుద్ధప్రారంభమున కాజ్ఞయిచ్చునని.

అర్జు: కృష్ణా! అట్లయిన మనము సన్నద్ధులమగుదము.

కృష్ణ: ఇంక మనమిప్పుడు చేయదగినదేమున్నది?

అర్జు: ఏమియునులేదు; గాని, శాత్రవులు దుర్మార్గులై యిదివఱకు మాకాచరించిన కపటద్యూతపరాజయము, ద్రౌపదీపరాభవము, అరణ్యాజ్ఞాతవాస కష్టములు మున్నగు నిక్కట్టులవలనఁ బ్రజ్వరిల్లుచుండిన నాక్రోధాగ్ని ప్రజ్వలించి తీఱని వీరావేశముతో నేనొక్కసారి వారినందఱను సింహావలోకనము చేయవలయునని యున్నది. కావున మనరథము నుభయసేనల నడుమ నిల్పుము,

కృష్ణ: ఓహో! అదియానకోరిక? అట్లేచేసెదను.

[అట్లుచేయుచు]

అర్జునా! చూడుము కనులార నీశత్రుసేనలను,

అర్జు: (చాలసేపటువిటు చూచుచున్నాఁడు)

కృష్ణ: అర్జునా! ఏమిది? అట్లు చూచుచుంటివి? (అతని గలయఁజూచి, ఓహో! నీగాండీవము చేతినుండి జారుచున్నదే! నీయొడలు వడఁకుచున్నది గూడను! అర్జునా!— అర్జునా!—ఆ దేమోయి మాటాడవు? పెదవులెండుకొనిపోవుచున్నట్లున్నవి!—(నవ్వి) శత్రువులనుజూచి చలితుఁడవైతివా! భీభత్సుఁడవగు నీవు భీభత్సరసమునఁ బడితివి కాఁబోలును!

అర్జు—కృష్ణా! ఆదేమో—ఆదేమో—నీరందతీనిఁ జూచెఁగనే. అదిభయము గాదు. నిజముగఁగాదు. ఒకవిధమైన—అది అనిర్వచనీయముగ నున్నదిసుమా!—ఒకవిధమైన జాలి, కార్పణ్యము, కలదన్నకొలఁదిని నన్నలముకొన్నది; పైఁగప్పినది!

కృష్ణ—[పెద్దగనవ్వి] శత్రువులనుజూచి జాలిపడు శౌర్యధనుఁడవు ప్రపంచమున నీవొక్కఁడవే కనఁబడుచున్నావు!

అర్జు—బావా! అట్లనవ్వకుము! నాకార్పణ్యమునకుఁ గారణము లేకపోలేదు. చూడు, నీవుమాత్రము కాదనుమనేమో! ఇందఱు బంధువులను—ఒకరా, ఇద్దరా చూడు!—ఇందఱు పుత్రులను, పౌత్రులను, మిత్రులను, భ్రాతలను, గురువులను చేతులారజంపుకొని యేమని తలయెత్తగలము? అయ్యో! అదిక్కుమాలిన రాజ్యలాభముకొఱకో యిట్లాచరించుట!

కృష్ణ—[పరిహాసముగా] నాయనా! కాదు. ఏదియు లేకుండ, బొట్టుకొట్టుక పెట్టి దగ్గఱకుఁ బిల్చి, నీమువైపెకెంత జాలి గలదని, యర్ధరాజ్యమును శాత్రవులు నీకట్టెయర్పింతురనుకొంటివి కాఁబోలును!

అర్జు—బావా! అదికాదు, బంధువధ మహాపాతకమని జంకుచున్నాఁడను. చూచుచుఁ జూచుచు నెత్తురు కూటికట్టాసింపఁగలమా?

కృష్ణ—అర్జునా! ఏటిమాటలివి? అట్లని మొదటనే నీకుఁ దెలియదామంటి?

అర్జు—కాని, వీరినందఱ నొక్కటఁజూచుసరికిఁ, గులక్షయదోషము నామనసోవిసికిఁ గొండంతగ గోచరించి నన్నపగతధైర్యునిఁ జేసివైచినది. బావా! నిజమున కీయుద్ధమునకుఁ బ్రతిఫలమదియేగదా! కులక్షయమువల్లఁ గులధర్మనాశనము, ధర్మనాశనమువల్ల నధర్మాభివృద్ధి, యందుచేఁగుల స్త్రీలు దుష్టశీలలయి వర్ణసంకరులను గనుట, వర్ణసాంకర్యమువల్ల నరకకూపపతనము, ఇవన్నియుఁ దప్పనిసరియేకావా? లోకము నిట్టి యధర్మప్రవృత్తముగఁజేయుటకు మేమే బాధ్యులమగుచున్నామే! ఇంకమాకు బుట్టగతులుండునేమో చెప్పుము!

కృష్ణ—అయిన నిప్పుడేమిచేయుదువు?

అర్జు—కృష్ణా! ఇది నానిశ్చయము. వినుము, "రాజ్యాంతే నరకంధ్రువ"మన్న నార్యోక్తి ననుసరించి, నరకహేతువగు నీరాజ్యకాంక్షకంటె నేఁడెంత బంగము [illegible] బెట్టుకొని మేమెట్లుతరుమమని జీవింపఁగలము? ధార్తరాష్ట్రులు నన్నుఁజంపినను సరేకాని, నా కీయుద్ధము వలదు, వలదు—ముమ్మాటికి—వలదు. అయ్యో! మేమెంతటి పాపకార్యమునకుఁ దలయొగ్గితిమి!......[కూలఁబడుచున్నాఁడు]

కృష్ణ—అర్జునా! అర్జునా! నీకేమైనఁ బిచ్చిపట్టినదా? ఏమది? అట్లుకూలఁబడితివి! లెమ్ము—లెమ్ము.

అర్జు—బావా! నీవు వేయిచెప్పుము. లక్ష చెప్పుము. లేవఁజాలను.

కృష్ణ—అబ్బా! నీకీపాడు కార్పణ్యమెక్కడిదాపరించినదోయీ! అర్జునా! అటు చూడుము. వీరసంరంభమున విచ్చుకెట్టఁబోవుచున్న నీశత్రుసైన్యము కత్తులెత్తియుట్లు కూలఁబడుట, కయ్యయ్యో! ఆ కౌరవులైనను లెట్లు నవ్వుచున్నారో?

అర్జు—అయ్యో! మాబ్రతుకు మొదటినుండియు నగుఁబాటే యైనది. ఒక్క యిప్పుడేయేమి?

కృష్ణ—ఇంకమనిస్సుమాలి, యాఁడువానివలె నట్లు ప్రక్కనవేసెదవా? కాని యర్జునా! నీవు క్షత్రియుఁడవుగదా! క్షత్రియునకు విశ్వహితార్థమై విరోధులను గెల్చుటొండె; లేక తాను వీరశయ్యనెక్కుటొండె ధర్మముగదా! నీవిప్పుడీ రెంటికిఁజెందిన రేఖపై రథముపైఁగా కుచావుకొని కూర్చున్నఁజేరా, ప్రతిజ్ఞయా? పేర్మిప్రతిష్ఠలిట్లున్నను ధర్మభంగదోషము నిన్నావరించుటలేదా? ధర్మాచరణమునుగూర్చి యెంత నిముసముక్రిందట లోకులని యంతయుపన్యాసమును వల్లించితివి? స్వధర్మమైన క్షత్రియధర్మమునకు సంపూర్ణముగ నీళ్లు విడువవలసినదేనా ఏమి? మాటాడవేమి!

అర్జు—అయ్యయ్యో! మఱల నాకంఠమునకే వేసితివేమయ్యా! బావా!—[కొంచెమాగి]—బావా!—నీవన్నదినిజమే! ఒకవైపు స్వ-ధ-ర్మో-ల్లంఘనము! ఇంకొకవైపు బంధు-జన-సంహారము! రెండును నరకహేతువులే! ఇంకేది పూనుకొనను? ఏదిమానుకొనను? [యోచించి] ఛీ! నూఱారగుఁగాక! లేక నూఱగుఁగాక! స్వధర్మమును మానుకొందునా? ధార్తరాష్ట్రులు కపటద్యూతమున మమ్మునోడించి, దాసులనుగఁజేసికొని, కంఠమునఁ బాశముగట్టి చేసికొన్న కొంతను నిండుఁగొలువులో మారేమొకటఁ గట్టుపుట్టములొలిచి యవమానింపఁ జూచినప్పుడు, దనదలవలెఁ గన్నులు రెండుపెట్టుకొని కదలక చూచుచుండినది, అధర్మమునకు దాసులమయియేకాదా? కడచేని యడవులలో నదునరాని యిడుమలఁబడి, తుదకు విరటునియొద్దఁ గొలువుసేసిరి యసిధారావ్రతతుల్యమగు నజ్ఞాతవాసము నప్రతిహతముగ నాచరించివచ్చినది, అధర్మబద్ధుల మయియేగదా! "ధర్మజుఁడే మాయన్న, ధర్మాచరణమే మాజీవన"మని యున్న మేము ధర్మరహితులమై పోవలసినదే! పాపము శమించుఁగాక! పాపము శమించుఁగాక! స్వధర్మమునకు—మఱి—నేఁడులోఁగిన స్వబంధునాశనమేగదా! అందులకు నన్ను నీవెంత ప్రోత్సహించుకొన్నను, గాండీవము పయికిఁ గరము పోవుటలేదేమంటి? ఏమినే యుదును? యుద్ధము చేత "అహింసాపరమోధర్మ"యను సిద్ధాంతమున కేమఱునడిచినట్లు గాదా? [పెద్దగా] ఓ నరకాసురమారకా! నాకిప్పుడు దిక్కుతెసదోఁచుటలేదుసుమా! ఏది ధర్మమో, ఏది యధర్మమో నాకస్పష్టముగ గోచరించుటలేదు, అక్కటా! ఎట్టి సందిగ్ధస్థితిలోఁబడిపోయితినో చూడుము! ఇప్పుడు నీవు దప్ప నాకు శరణ్యులు లేరు, నీవు చెప్పుము! నిను శిష్యుఁడనయ్యెదను. అనుగ్రహించి నేనిప్పుడేమి చేయవలయునో, ఎటుపోయిన శ్రేయస్కరమో యానతిమ్ము.

కృష్ణ—అర్జునా! నీవన్నియుఁ దెలిసినవానివలె మాట్లాడుచు, శోచింపఁదగనివారినిఁ గూర్చి విచారపడుచున్నావు. చచ్చినవారికిని జావనివారికిని బండితులు వగతురా? చావేఁ? ప్రమేమి' దేహదేహిసంయోగము ప్రమను, తద్వియోగము, మృతిగదా! దేహమెప్పటికి నశ్వరమే. పరిణామయుక్తమే! ఆత్మ, అవధ్యుఁడు, అవినాశి, అచలుఁడు, సర్వవ్యాపి. ఇంకనీవెవ్వరినిఁ జంపుదువు? నీచేఁజచ్చువారెవరు! దేహమందలి బాల్యయౌవన వార్ధకాదులెట్లు ప్రకృతిసిద్ధమో, ఆత్మ కదేహాంతరప్రాప్తి యును నంతేసుమా! [illegible]

యాత్మయు నీదేహమును వీడి దేహాంతరము స్వీకరించు నప్పు డేడు పెందు కని?

అర్జు— ఓహో! గొప్పచిక్కు చెప్పిపెట్టితివే!

కృష్ణ— చిక్కేమున్నది? పోని యొకవేళ వారియాత్మ యెప్పుడును జచ్చుచుండుటచు నుండునానిట్లుగా దలంచినను నీ విచారమువల్ల నేమి ప్రయోజనము? పుట్టినవారు గిట్టకుందురా? ఇట్టిపరిహార్యమైన విషయమున నీవు విచారింపం దగదు. క్షత్రియధర్మమును బట్టికూడ నీవు విచారపడవచ్చునా? క్షత్రియునకు యుద్ధముకంటె గొరదగినదేమున్నది? అట్టిది దానియంతనది సంప్రాప్తమగుచో వలదనవచ్చునా? మానుకొన్నయెడ స్వధర్మోల్లంఘనము-కీర్తి నాశనము-అపకీర్తి-పాపప్రాప్తి-ఇంతేకదా ఫలితము? చూడు మా సైనికులెట్లునిందింపం గలరో? మానవంతునకిట్టి జీవితముకంటె మరణము మేలుగదా! కావున లెమ్ము యుద్ధము నకు,

అర్జు— బావా! నీవన్నదినిజమే గాని; యుద్ధము చేసినమాత్రము నంబాపముతప్పునా?

కృష్ణ— చేయవలసినపద్ధతి దెలిసి చేసిన నేలతప్పదు? యుద్ధము కామ్యకోధాదులకు లోబడిగాక, స్వధర్మమని యెంచి, జయాపజయములయందు మనస్సు నేకీభవింపజేసికొని. బుద్ధియోగాశ్రయమువల్ల నింద్రియ నిగ్రహముగల్గి, చేసినయెడల త్రిలోకములను నీ వచేలనిమ్ము పండు పాటను గావామతే? యోగులందరు చేయుపద్ధతియేయిట్టిదిగదా!

అర్జు— ఓహో! యుద్ధముకో అనునేను యోగినిగావలయునందువా యేమి!

కృష్ణ— ఔను; కర్మయోగివి కావలయును. ద్వంద్వములయందు సమభావముతో గర్మలుచేయు నేర్పునే యోగమందురు. కావున నట్టిబుద్ధియోగమును శరణు బొందుము. దానికన్న కేవల కర్మాచరణము తక్కువ నిగదా మతీ!

అర్జు— అదేమి? కర్మ చేయుటతప్పదందువు; దానికన్న బుద్ధియోగము మంచిదందువు! నాకేమియు బోధపడుటలేదు.

కృష్ణ— అదిగాదోయి! ఇదివరను పూర్వము జ్ఞానయోగమని, కర్మయోగమని, రెండు నిష్ఠలు [illegible] ఈరెంటికి భేదము కల్పితమే గాని వాస్తవము కాదు. కర్మ [illegible] గ జేయమివల్ల, వానిని సన్యసించుటవల్ల నైష్కర్మ్యసిద్ధింపదు. కర్మ [illegible] పూర్తిగ విసర్జించినచో జీవయాత్రయు దుర్లభముగదా! కావున గర్మలు చేయవలసినదే! ఎట్లందువా, కర్మఫలాభిసంధి వదలిపెట్టి శ్రీకృష్ణునకు సమర్పణభావముతో [illegible] బుద్ధియోగమనవచ్చును. అట్లుచేయు వానికి మోక్షము కరతలామలకము. తాను దెలిసినవాడైనను, లోకము ధర్మప్రవృత్తము గ జేయుటకయినను, కర్మాచరణము చాలకేదప్పదు.

అర్జు— అయినను కృష్ణా! నీవు చెప్పిన బుద్ధియోగ ప్రాప్తికి [illegible] యత్నించుటకు [illegible] గలయేమి!

కృష్ణ— వానికేమ్న [illegible] మర్మములేదు. ఒక్క వానికే గాదు; ప్రకృతియందు [illegible] జేయువారికే కందరికిని లేదు. ఈ శరీరమున నన్ను ప్రత్యక్షముగ [illegible] బొందిన [illegible] ఎందుకు! అనడు, జిజ్ఞాసువు, ఆర్తుడు, జ్ఞానియనెడు నలుగురు [illegible] నేను [illegible] వానికన్నచింతించుటకు గావున. నేనే వాని యోగక్షేమములరయుచుందును. నిపుణజ్ఞానవయు స్వధర్మమగు యుద్ధమునకులెమ్ము,

అర్జు— వానికునయగు మార్గమేది?

కృష్ణ— నన్ను సర్వభూతాంతర్యామినిగా, సర్వకర్తను, సర్వభర్తను, సర్వహర్తను నేనే యని నమ్ముట [illegible]

అర్జు— నీవుసర్వభూతాంతర్యామియనిన ప్పుడు, [illegible] తెలిసికొనగలమయ్యా!

కృష్ణ— ఆదియాపరందేవాము! నేనేయీవిశ్వమను; యీవిశ్వమే నేనునుసుమా! యీవిశ్వవిభూతియందు [illegible] తేజ [illegible] నా [illegible] విశ్వమాహాత్మ్యము [illegible] నరు. అజ్ఞానముచేగప్పుడులేకేగాని చూడవీలులేదు.

అర్జు— స్వామీ! ఎంతదనుక [illegible] యీ పదేశము చేసినా మను నా [illegible] మోహము [illegible] తిని. ఏదీ! ఒక్కమాటు నాకు [illegible] జేసి నా చేవిశ్వరూపమును దర్శనము చేయింపవా!

కృష్ణ— అర్జునా! నీవు నాను [illegible] చూడజాలవు. కావున నే [illegible] దివ్యదృష్టినిచ్చెదను [illegible] అదిగో చూడుము (కనులు తెరచి) ఇదిగోచూడుము

అర్జు— (నిర్భాంతుడై [illegible]) ఆహా! ధన్యోస్మి ధన్యోస్మి (కనులుమూసి) ఓ! ఆదేమి? ఆజగన్మంగళవిగ్రహము. భయంకరమ్మై దేవతగ మారుచున్న దేమి! కౌరవపాండవు లందరు నా మృత్యుముఖమున బ్రవేశించుచున్నారే! అయ్యో! ఆదేమి!

కృష్ణ— అర్జునా! నేజెప్పలేదా! యీ కౌరవసైన్యములన్నియు మృతమయియున్నదని? నీవు నిమిత్తమాత్రముగ బనిచేసి మాటదక్కించుకోవలసియున్నది.

అర్జు— స్వామీ! మా వు దుర్భరముగ మున్నది. ఇంక [illegible] ను. నీ స్వరూపమును ఉపసంహరింపుము. [illegible] పికొనును;

కృష్ణ— (విశ్వరూపమును జాలించి) అర్జునా ఏమందువు? నీ జెప్పినట్లు చేయుదువా మతీ!

అర్జు— అమ్మయ్య! బావా! ఇప్పటికి ప్రాణములు దేరుకొన్నవి. నీ జ్ఞానోపదేశమువలన కర్తవ్యాచరణతత్త్వము నన్నులము పూర్వమోహమంతయు వచ్చిపోయినది. ఇప్పుడే శరీరమున క్రొత్తగ బలము వచ్చినట్లుగ నున్నది. నిశ్చయముగ యుద్ధము చేసెదను.

కృష్ణ— అర్జునా! మంచిమాటచెప్పితివి. ఎవ్వరు స్వధర్మము ననుసరించి [illegible] జెంచి, నన్నే శరణు బొందుదురో, అట్టిభక్తులకు, యోగులకు, జ్ఞానులకు నేనే పరమప్రాప్యమనుసుమా! —మతీ రథములో నెక్కుమా!

(తెక్రావాలను)

జిల్లాల వార్తలు

హరికథలు

[ఒకవిలేఖరి]

హనుమకొండ, ౧-౪-౪౮

హనుమకొండ జిల్లా వరంగల్లు, ఉడియవతుల దేవాలయమునందు మార్గశిర బ[illegible] దివారము మొదలుకొని ప్రతిదినము రాత్రి [illegible] గంటలనుండి ౧౧గంటలవరకు మట్టెవాడ నివాసులగు శ్రీరామ ఓలేటి [illegible] వాచార్యులవారిచే హరికథాకాలక్షేపము జరుపబడుచున్నది. ఇదివరకు సీతాకల్యాణము అంబరీషోపాఖ్యానము, ద్రౌపదీవస్త్రాపహరణము. గయోపాఖ్యానము, మరియు [illegible] పట్టాభిషేకము చెప్పబడియున్నవి. యీహరికథాశ్రవణమునకు స్త్రీలు, పురుషులు శ్రద్ధాసక్తులచే వచ్చుచున్నారు. యీహరికథలు మార్గశిరమాసాంతమువరకు, జరుపబడునని వినుచున్నారము.

శ్రీరామ గోవర్ధన [illegible] మాచార్యులవారును, శ్రీమాన్ [illegible] రంగాచార్యులవారును, రాజేశ్రీ ఇమ్మడిశెట్టి వీరమల్లయ్యగారును హరికథలు జరుపుటకై మిక్కిలి శ్రద్ధచే చందాలు ప్రోగుచేయుచున్నారు.

ఆంజనేయ బాలసంజీవి భక్తసమాజము

శ్రీ అంజనేయ బాలసంజీవి భక్తసమాజము, గిర్మాజీపేట వరంగల్లు వైపునుండి వ్రాయబడినట్లు మాకు క్రిందిలేఖ వచ్చినది సంఘములో పది బాలురున్నట్లు వారందరి పేర్లు ఒకటేవిధముగు దస్తూరిలో ఉన్నవి.

"ఈ వరంగల్ పట్టణమునందు మొత్తము ౪ హిందూ దేవాలయము [illegible] ఈదేవాలయములలో బ్రాహ్మోత్సవములు శ్రేష్ఠి మహాజనుల [illegible] నేటివరకు [illegible] జరుపు [illegible] గిర్మాజీపేట ఆంజనేయ దేవాలయ [illegible] బ్రాహ్మణులు [illegible] ములలోనికి [illegible] ప్రవేశించి వలయు [illegible] చేయుచు [illegible] దేవుడున్నాడు. [illegible] కూడ కొంత భాగము [illegible] లచే [illegible] [illegible] భాగముతో నొక మహావ్యక్తియు (రాజ్జి) [illegible] దేవాలయము (ఒకటి) యున్నది. ఇచ్చట [illegible] పెద్దలు, పిల్లలు, బాలురు, బాలికలు, స్త్రీలు పురుషులు [illegible] అధికారముల [illegible] రించి యావన్మందు [illegible] పార్థన సలుపుచున్నారు. మాదేవాలయములలో నొక హిందూవు దేవ [illegible] ములోనికి వచ్చి [illegible] ప్రవేశించినవారు లేరు. మేము భొంగిరము [illegible] సదరు అంజనేయదేవాలయము [illegible] పుపఒడి యోగ్యులగా నున్నందున మేము వెళ్లి [illegible] విగ్రహముకు అర్చనలు [illegible] దర్శించినమాత్రమున నే మాకొకవిధమైన భ్రాంతిగలిగి అటలముపలి అనుదరమునో హరమైన అంజనేయ విగ్రహమును చూచుటకు మొక్కు

పనులిడుమును మాలో మేము స్వామియెదుట శపథపూర్వకముగా యేర్పాటుచేసితిమి కదా ది. ౧౯-౧౨-౪౭ శనివారమునుంచి భజన ప్రారంభించి ప్రతిదినము నప్పుడు ప్రతి శనివారము అంజనేయస్వామిని పుష్పహారములచే అలంకరించి భోగము చేయించి భజన సమాప్తి కాగానే తీర్థప్రసాదాలు స్వీకరించి తమతమ గృహములలోనికి వెళ్లవలయును. ఇందుకు [illegible] ఫలం బొందుదుమని [illegible] అను జన్మము నేటికి (౧౯) [illegible] మా సంఘమునకు శ్రీ ఆంజనేయ బాలసంజీవి భక్తసమాజమని నామకరణము [illegible] ఆంజనేయస్వామి [illegible] ముక్తి ధాన్యము, మరియు ధర్మార్థకామము [illegible] కలవని మా పెద్దలచే వినుచున్నాము.

ఆదేవాలయముముందు వీధిలోనున్న శ్రేష్ఠి మహాజనులు శ్రీమంతులు, ధనవంతులుగా నున్నారు. కాని వారు ఈదేవాలయవిషయములో శ్రద్ధపుచ్చుకొనరు [illegible] సహాయముగా నుండరు.

స్వర్గతుల్యము, కాని విద్యలేదు

కందుకూరు గ్రామస్థితి

(ఒకవిలేఖరి)

కందుకూరు, ౨౭-౩-౪౮

ఈగ్రామము మధిరా తాలూకాలో కేరుయున్న. బ్రిటిషు కు సమీపముగనుండును. ఇచ్చటరెడ్లు అధిక సంఖ్యాకులుగా నున్నారు. రెడ్లగృహములు సుమారు నూరుకంటె నెక్కువ గలవు. ఇతరవర్ణస్థులగృహములు అయిదారువందలకంటె నెక్కువగలవు. భూమి సారవంతమై పొగాకు, మిరప, వరి మొదలగు పంటలుపండును. గ్రామమునకు పడమటి భాగమున వేంకటేశ్వరస్వామి దేవాలయము కలదు. ఏటేటను ఫాల్గుణ శు॥ ౧౫ నకు తిరునాళ్ల జరుగును. నలుమూలలనుండి జనులు వృషభములు తోలుకొని వచ్చెదరు. ఇచ్చటి ప్రజలు స్వర్గమువలె గ్రామమందు సుఖజీవనము గడుపుచుండిరి.

కానియీగ్రామము విద్యయందు చాలవెనుకబడి యున్నది. ఒకలోకల్ ఫండ్ స్కూలు అయినను గ్రామమందులేదు అచ్చటకొంతమంది విద్యావంతులున్నప్పటికి స్కూలుకొరకు ప్రయత్నించుటలేదు ఎందరో బాలురు స్కూలులేక విద్యావిహీనులగుచున్నారు. [illegible] స్కూలు కొరకు ఎవరో దరఖాస్తు పెట్టిరి. [illegible] యెప్పటికి [illegible] కనుగొనవారే లేరు. [illegible] గ్రామము [illegible] విద్యచెప్పుకొను వారలకు [illegible] లెగించుచుందురు.

తల్లాడ గొల్లల గొడవ

నాకాపురస్థలము ఏదైనను నేను ఇప్పుడే! దాదాపు ౭,౮ మాసములనుండి [illegible] పనిమీద వైరా, కల్లూరు, మధిర తాలూకాలో పనిచేయుచుంటిని. అట్టిపని [illegible] వివరించుటకు యవకాశములేను [illegible] చుండుటచే [illegible] తుడుగాక. నాటోపనిలినయెడ [illegible] తల్లాడ గ్రామమే [illegible] ఇచ్చట [illegible] చెప్పట కవకాశములేను. [illegible] వాంగను [illegible] కు తల్లాడ [illegible] కూడా నచ్చియున్నను. [illegible] వేచ్చట [illegible] దేమిచేయుదుము [illegible] జేయుటకు [illegible] మా [illegible] మూము [illegible] మాము [illegible] యుండిరి. [illegible] గా [illegible] లో [illegible] గా [illegible] ఈ [illegible] ఉండిరి. నేను [illegible] సనాతనుల [illegible] తుడు [illegible] నుండి [illegible] ౨౩-౩-౪౮ తేదిన ప్రయాణమై తల్లాడ గ్రామము [illegible] యీమధ్య [illegible] వచ్చి [illegible] గ్రామ [illegible] నివాస [illegible] ఇచ్చట [illegible] మురాచారముల [illegible] వెలిపెట్టి వారలను [illegible] బ, కొట్టి [illegible] యెంత సంపాదించుటకు [illegible] సనాతనులకింత యోగ్యాయోగ్యత యెందుకు?

ఇట్లు

సత్యాన్వేషి

జాబులు

దేవుని వయస్సెంత?

ఒక గ్రామజోటు ప్రశ్న

౨౬ వ సంవత్సర అనగా మార్గశిర బ౹౹ ౧౦ తేదీగల గోల్కొండపత్రికలో శ్రీ. ఆదినారాయణ ప్రతికేలు గారు యీవిధముగా వ్రాసినారు. "జ్ఞాన, విజ్ఞానములచే యీశ్వరునిబడయుటకు యేర్పరుపబడిన ఒక నియమమునే మతమందురు" అని వ్రాసినారు. దీనిని చూచుటచే ఒక ప్రశ్న యేమనగా, యేవిధముగా చేసినట్లు అయిన ఈశ్వరుని బడయుదురు? ఈశ్వరుడు ఎటువంటి ఆకారముగలవాడు? అతడు యెప్పటినుండిగలడు? అతడు ఎచ్చటను దయించెను? అతనికి యిప్పటికి యెన్ని వత్సరములు? అతనిని బడయుట యెట్లు? యిది గాక మన హిందూమతమని కొందరు, మహమ్మదీయమతమని కొందరు నానామతములవారున్నారు. ఈశ్వరుని బడయువారికి యిన్ని మతముల పేర్లు యెందుకు కలిగెను.

శంకరరావు బి. ఏ.

అధికారుల తముల తగ్గించుడు

౧

రైతులరక్షణ ఎప్పుడు

పన్ను మాఫీ సంగతి తెల్యక రైతులమగు మేము చాల కొందరలో నుంటిమి గాని మొన్న తహసీల్ నుండి గస్తి నెం ౨౭ తేదీ బహమన్ తేదీన వచ్చిన నోటీసులవల్ల మాఫీ సంగతి తెలిసినది. కాని రైతుబావుడీ కిత్తాలకు బాగాయితీ కిత్తాలకు మాఫీ లేదట. యీరెండు తఖ్తలలో నే చెల్లించేటివి. పడావవున్న భూములను రబ్బీలో చేర్చగలందుకై ౨౯-౪ తేదీ ౧౩౪౪ తేదీన తహసీల్ నుండి పట్వారీలకు హుకుం యిచ్చినారు కాని కొన్ని రబ్బీలో చేర్చి కొన్ని పునాసమతా తెబాలోదించితే వాటిని మతా తెబానుండి లేపి రబ్బీలో చేర్చగలందుకు హుకుం యిచ్చినారు. పేద్యమయినభూముల ఫలితము హీనదశయందుండుటచేతనే మ.ఘ.వ. దయామయులగు ప్రభువుగారు రైతుల దుస్థితి తొలగించుటకు పునాసపన్ను రూపాయకి రెండణాలు మాఫీ రెండణాలు బగాయిందా అటు పింగి రెండణాలు మాఫీ యిచ్చిపోషించితే అధికారులు పడావవున్న భూముల రబ్బీలో చేర్చవలెనని తెలుపు బావుడీలకు బాగాయితీ మాఫీ లేదనుటయెట్లు పునాసలు పడావవున్న రబ్బీలో కూడ పడావవుండె. పడావవున్న భూములకు మాఫీయెందుకొరకు అనుగ్రహించకూడదు? రైతు భూమిని అవశ్యముగా పడావవుంచునా? ఇబ్బందులవలన కోలేక సమయమునకు రంకురుల కనో కాని కేవలము వ్యవసాయమే జీవనాధారముగల రైతెప్పటికి పడావవుంచడు. రైతులింతదుస్థితియందుండ అధికారుల జీతములు తగ్గించితే యింకన మాఫీయొక్క వైకష్టములనుండి రైతులు విముక్తి కాగలరు. వేగులుబలములు కూడను దైవమా మాకేవిధారిన గుపరచవాయని మొరపెట్టుసమయమునకు పిడికెడన్నము లభించిన కొం తబాధ నివారణమౌను కదా! మ.ఘ.వ. ప్రభువుగారు రైతువిస్థలను గుణుక్కన్న దుస్థితినుండి తొలగించుటకు చూపిన్ప పేమకు కృతజ్ఞత తెల్పుచు మ.ఘ.వ. ప్రభువుగారు రాజకుమారులు రాకుమారితలు చిరకాలము సుఖముగానుండుటకు ఈశ్వరుని ప్రార్థించుచున్నారము పడావవున్న భూములు రబ్బీలోనున్న పునాసలోనున్న వాటికి బేర్పు గావుడీ కిత్తాలకు బాగాయి కిత్తాలకు మాఫీ జతహసీల్ కు యివ్వగలందులకు మ.రా. మండలాధికారికి, సూబేదారు గారికి వినతిపత్రములు టప్పాజర్యాన అర్పించుకున్నాము తామువూహించిన్యాం బంధరాఖాధి కొరకు తెల్పప్రార్థితులు

ఇట్లు

మా సేపల్లి రైతు

ఆంధ్రమహాసభ

భావి సూచనలు

(చిత్రగుప్తుడు)

ఇంతవరకు మూడు ఆంధ్రసభలు కొలిచినారు. కాని మన మేదికకుపోవుచున్నామో, ఏమియుద్దేశమో, యేమిచేయుచున్నామో మనకేస్పష్టముగా తెలియదు. మహాసభవలన నేమియు లేకపోయినను సౌఖ్యలాభము మాత్రము కలుగుచున్నది. ఏ ప్రాంతమందు జరుగునో యాప్రాంతమందు కొంత ప్రబోధము కలుగుచున్నది. కాని యింతమాత్రమున లాభము లేదు, సభకుపోవువారికి కాలహరణము, ద్రవ్యనష్టము, ఆహ్వాన సంఘమువారికి విద్యుత్పాపప్పు ప్రస్తుతమైనను తప్పకపట్టుట విమర్శనకు గురియగుటతప్ప, కొందరు యువకులు భోజనమునకు తిరుగుట యున్నట్లులేదని, తమకు కాలమునకు పిలుపులేదని వాలంటియరు పరిగాపని చేయుటలేదని తెలుగుబటూడాశతకు.

మరియు సభా కార్యక్రమములందును చర్చింపవలసిన విషయములు సరిగా చర్చింపబడవు. మన రాష్ట్రపరిస్థితులనుబట్టి ప్రభుత్వము వారికి కొన్ని తీర్మానములు వచ్చును.

[౧] సుప్రసిద్ధ గస్తీ ౫౩
[౨] సుప్రసిద్ధ భాషాపాఠశాలల గస్తీ
[౩] అవాదిగావచ్చినకట్టు.
[౪] యీమూడవసభలో వ్యవసాయకుల కష్టముల సంబంధమైన తీర్మానములు కూడ ప్రభుత్వమువారికి వచ్చినట్లులేదు.
[౫] వర్తకుల సంఘములు కూడ అనపేక్షతో యుట్టైవట్లు గోచరించుచున్నవి.

ఇక సనాతనులకు వచ్చునవి సర్వసంఘతీర్మానములు. అందుముఖ్యముగా

[౧] బాల్యవివాహములు
[౨] వితంతువివాహములు
[౩] అస్పృశ్యతానివారణము
[౪] యీమూడవసభలో దేవాలయములందు ప్రాణిహింసనిషేధము కూడ వచ్చునట్లు ఏర్పడెను.

ఇక మిగిలినవి కొద్దియే! అకొద్దివాటిలో కూడ సంవత్సరము ౨౩ అధ్యక్షులను నుండియే ప్రవేశపెట్ట బడవలసి వచ్చెను;

[౨] జాగీర్లలో విద్య బొత్తిగా లేకుండుట. ఈ యంశమునుఎవ్వరును గమనించుటలేదు. జాగీర్లు రాష్ట్రములో మూడవవంతుకు పైగానున్నవి. వీటిలో విజయులలో విద్యావంతులపట్టిక తయారుచేసిన నూటికి గుమాస్తామే చదివినవారు తేలుదురో లేదో! కావున జాగీర్దారులనుండి నూటికి౧ రూపాయాల ప్రకారము ప్రభుత్వమువారు వసూలుచేసి విద్యాశాఖాద్వారా జాగీరు హోబలకు విద్యచెప్పింపవలసి యుండును. జాగీరుపోలీసు అధికారము ఖాల్సా క్రిందికి తీసికొనుటకు ముందే విద్యాధికారము మొదలుపొందవలెను.

[౩] ప్రతిగ్రామములో నొకబడి తప్పక యుండవలెను,
[౪] ఈ స్వామియాధిపత్యము వలన కుర్తూ కానివారికి లాభము లేకుండుట.
[౫] హైస్కూల్సు కాలేజీల విలాయతీ విద్యార్థుల పైఖర్చు సగము పైగా చేయుట.
[౧] విద్యార్థి వేతనములు [వజీఫాల] పద్ధతి. యీపద్ధతి చాలవిపరీతము గానున్నది.

యింకేమి మిగిలినదో ఆలోచించుడు ఇట్టి విశేషముల తో కూడిన సభచేయుటకు బహులాభముండుట మేలు. జనులకు కాలహరణము ద్రవ్యనష్టము కలుగును.

మనప్రభుత్వమువారు కొంచెము దారభావము వారైన చిక్కులేమియుండవు. ప్రభుత్వమువారు జనులకు కావలసినంత స్వాతంత్ర్యమిచ్చినారందురు. ప్రభువుకు ప్రజలపై పేమ అపారము. ప్రజలు ప్రభుభక్తి పరాయణులు. ఇంక గస్తీ ౫౩ ఎందుకు. అదితీసివేయుడని ప్రార్థించిన నేరమా.

మొకస్సిదొరవారు క్రొత్తగావచ్చినారుకదా. వారు తెం పీండ్లుగా హిందూస్థానీ విద్యాసమస్య లేరిగినవారుకదా! ఏదేశమందైనను భాషాబల్లు పోలీసువారిచేమాయించే గస్తీని చూచినారా? ఈ రాష్ట్రములో ప్రతియేట సుమారు ౧కోటి రూపాయాలు విద్యకై ఖర్చుచేయుచున్నారే! ఇంతద్రవ్యము ఖర్చుఅయినను విద్యావ్యాపకము హెచ్చుటలేదేల? కారణమేమనగా.

(౧) భాషాపాఠశాలలపై ఆజ్ఞయుండుట సర్కమిటీయేర్పాటుచేసి యిప్పుడు నగరములోని హైస్కూల్లలో కాలేజీలలో చదువు విద్యార్థులకివ్వు స్కాలర్షిప్పులను విచారించి చూచిన అందులకుమంచి అవసరములుగానుండుట వెల్లడియగును. ఈపద్ధతియే పూర్తిగా సెక్రటరీ యీ ప్రధమముతో రాష్ట్రగ్రామములందు సుమారు ౨౦౦౦౦ బస్తీ లేదు స్థాపించవచ్చును. మొకస్సికొరవారీయంశముల సోధచేసికొందురుగాక.

ఈరాష్ట్రములో పట్టిపీలన అవసరమైనవారు విశేషముగా హరిజనులు వారిపలన ఉచితముగా పిడించి నౌకరీలిప్పించు వారికేమియిచ్చి ప్రతిఫలమియ్యకుండినవారు బ్రదుకవలెనా చావవలెనా! ఉదాహరణార్థము ఒక అమీను గుర్రము దౌరాలో తినుచూయుండును. దానికి రెండుపూటల లాహూరి మేతగడ్డి ఉచితముగా కొరకుని బఖాల్ యింటినుండి సెనగలు ఉలవలు లభించును. కానిఅమీను గారి పెద్ద పెద్దపెట్టెలు దస్త్రాలు, మూటలు మోసుకొనిపోవు హరిజనస్త్రీలకు పురుషులకు దాణకాని తుదకు గడ్డికాని దొరకకున్నదయ్యో! అందరధికారులిప్పుడు చితముగా నౌకరిచేయించుకొనరు, కాని యిరంకైన యెవరైన అట్లుచేయించుకొనినచో ఆలేని హరిజనులను విచారించువారెవ్వరు?

కావున ప్రభుత్వమువారు కొంత ఉదారభావముతో తిలకించినసభలో పతీర్మానములకు కొద్దియో ప్రభుత్వశుభజ్ఞలను జనులకు బోధించి, ప్రభుత్వమువారివలన తప్పులేదనియును, ప్రభుత్వమువారి క్యాయము రెండైపై జరిగినవి చూపించుట యేయనియును బోధపడగలదు.

ఈపెట్టిచాకిరీ విషయములో జిల్లాఅధికారులు ఆత్మగ సంఘమువారుచేయుకృషిని తప్పర్థములతో భావించి ప్రతికూలముగా అభిప్రాయములిచ్చినారని వినుచును ఆదిమన గ్రహచారము.

ఇక సంస్కారతీర్మానము చర్చ. యీచర్చలు సనాతనులు నచ్చకుండిన ఈసభలను బహిష్కరించవచ్చును, తాము వేరేసభలుచేయవచ్చును. తమసభలకు సంస్కారులు రాకూడదని శాసింపవచ్చును. కాని తమకునచ్చకుండిన అధికారులవద్దకుపోయి అటంకములు కల్పింప ప్రయత్నించుట వింతమూలముగతీర్మానములకొటంకములు కలుగుట యుసమంజసముకాదు.

క్రైస్తవఫాదిరీలు తమ బోధచేయుదురు. ఆదిసనాతనులబోధలకు విరుద్ధమైన క్రైస్తవసభలుకూడదా? ముసల్మానులు తమ మసీదులో వాజ్ చేసికొందురు: ఆదిసనాతనులకు విరుద్ధమని నక్షత్రపకా యుండునా! తీర్మానము నచ్చనివారికి రెండేమార్గములున్నవి. అట్టిసభను బహిష్కరించుట. లేకున్న తమ యభిప్రాయములతో యేకీభవించినవారినందరిని జతచేసికొని సభలోప్రవేశించి తమవాదమును పూర్తిగా తమవాదబలముచేతను సంఖ్యాబలముచేతను తీర్మానముల పడగొట్టుట. ఈరెండునుచేయక,

"ఘటంభింద్యాత్ పటంఛింద్యాత్
కుర్యాద్వా గార్దభస్వనం
ఏనకేనాప్యుపాయేన
నరోయా ప్యాతిగౌరవం,"

అని కుండలు పగులగొట్టాను, బట్టలు చింపుకుంటాను, ఓండ్రపెట్టుతాను నీకేం నాయిష్టమువచ్చినట్లు చేస్తాను సర్వంకల్ల సాగరంకల్లా అని చిందులు త్రొక్కుచూడు నాదెబ్బ అని మొరటుగా పైత్యవికారపు చేష్టలుచేసిన అధికారులాపకువవలసినదేనా? సభానాయకులు ప్రతినిధులు కిమ్మనక సోహంఅని తోక ముడుచుకొనవలసినదేనా?

అయితేనేను మాత్సృములో సాక్షము చూపింపవలెనని యీవ్యాసము ప్రారంభముచేయగా శ్రుతిమించినది. అస్సలు భావిసూచనలు చేయనేలేదు కావున అవిముందువ్యాసములో మనవిచేసుకుంటాను, ఆంధ్రనాయకులు, యువకులు, అభిమానులు అందరూ పరీక్షించుచుండగలరని ప్రార్థన.

ఆర్య సమాజము

వరంగల్

క్రింద వ్రాయబడిన పెద్దలు నిర్ణయింపబడినారు.

౧. వల్ కల్ భీమయ్యగారు ... అధ్యక్షుడు
౨. కిష్టస్వామిగారు ... ఉపాధ్యక్షుడు
3. నోముల నర్సయ్యగారు ... కార్యదర్శి
౪. గోనె విశ్వనాథంగారు ... సహాయకార్యదర్శి
౫. వల్ కల్ వీరప్రకాశరావుగారు ... కోశాధ్యక్షుడు
౬. గూడూరు రాంకిషన్ గారు ... గ్రంథపాలకుడు

సభ్యులు

౧. పండిత్ లాలుగారు
౨. అర్జున్ రావుగారు
3. చందన్ మల్ జీ సెంగర కంపెనీ మేనేజర్
౪. బుర్రా కేశవులుగారు

జీవరక్షక ప్రచారకుల్వాండ్లు మాప్రార్థనవిని మేజిక్ లాటర్న్ యను దీపము తో సహా వరంగల్లువీధులలో ప్రచారముచేయుచుండగా మార్వాడి ప్రముఖులగు శ్రీ హరిచందు ఫూలచందు వీరుగూడ చేరియుండిరి, మేము వీరికిమిక్కిలి వందనీయులము. ఇదిగాక వీరు సమయానుకూలముగా యిదే ప్రకారం ప్రచారంచేస్తు ఉపదేశముచేయింపగలము. యెందుకన వరంగల్ అటువంటిపట్నం ఆంధ్రప్రాంతములో వైదిక ధర్మప్రచారంకాగలదు.

అధ్యక్షులు

[వైదికాదర్శి]

భువనగిరి

ప్ర్య, వి

ఈ గ్రామమునందు దాదాపు ఇరువదిదినములనుండి ప్లేగువ్యాధి ఆరంభమైనది. వంజరవాడలో నాలుగైదు కేసులగుటవలన నే గ్రామముతియు ఖాలీచేయబడెను. అంతటితో ఆగిపోయెను. ఎలుకలు పడుటలేదు. ఈలోపల ఎవరును బీమారు కాలేదు. ఈసంక్రాంతివెళ్లినట్లు అందరును మళ్లి గ్రామం చేయుటకు తలచుకొనుచున్నారు.

కిస్తువసూల్

ఖరీఫుకిస్తు వసూలగుచున్నది. పంటలుసరిగా లేక పండినవాటికిగూడ ధరలు లేక ప్రజలు కష్టపడుచున్నారు! అసలు రకము తప్ప ఖుబ్బలివ్వమని రైతులును ఖుబ్బలివ్వనిది గిర్దావర్లను నేనెట్లాగును ఎట్లుమెప్పింతుమని పట్వారులును తగవులాడుకొనుచున్నారు ఖుబ్బలిచ్చెదము వాటకరిసీదు యివ్వుమని రైతులు అట్టి రసీదు ఇచ్చిన మా నౌకరిలో ముప్పు వచ్చునని పట్వారులును వివాదపడుచున్నారు.

ఆంధ్ర మహిళా సభ

ఖమ్మంమెట్టునందు సమావేశమైన తృతీయాంధ్ర మహిళాసభ కధ్యక్షతవహించిన శ్రీమతి సీతాకుమారిగారు దమయుపన్యాసమున స్త్రీస్వాతంత్ర్యమన నెట్టిదియో చక్కగనిరూపించినది. సాంఘికముగను ఆర్థికముగను స్త్రీలెటుల వెనుకబడియుండిరో వారికిపురుషులతో బాటు సమానావకాశము లెటులగల్గియుండవలయునో వివరించిరి.

కాలమునుబట్టి స్త్రీలధర్మములును, ఆచారములును అన్నిటివలెనే మారుచుండునని యొప్పుకొనవలయును. వేదకాలము నాటి స్త్రీలతో బోల్చరాని ప్రయోజనములేకున్నను అవశ్యములు గమనింపవగియున్నవి. నేటికిని పట్టణసంపర్కములేని గ్రామములందుండు స్త్రీలకును, పట్టణవాసముచేయు స్త్రీలకును భేదముగన్పట్టును. వారలకు స్త్రీయుద్యము సంస్కరణమన్న నేమియో తెలియవు, ఆవిషయముల మాధ్యముతో నుండరు. స్త్రీస్వాతంత్ర్యమనిన వాక్యరముగూడ కాదు. అందులకుదగిన ప్రచారము గావలయును. పురుషులును స్త్రీలయెడ దమధర్మములను నిర్వర్తింపవలసియుండును. ఇదివరలో గల్గిన యనుభవముమీదనే స్త్రీలకు ఆర్థికస్వాతంత్ర్యముండవలయుననియు పురుషులతో బాటు వారసత్వపు హక్కు గల్గియుండవలెననియు మహిళాసభయందు తీర్మానము చేయవలసివచ్చినది. నేటివిద్య స్త్రీపురుషుల కొసంగుచున్నది అన్యోన్యపరస్పరాయత్తమును బోధపరచునటుల గాన్పించదు. అధ్యక్షురాలు స్త్రీలకు విద్యావిషయమున రక్షణలు. మినహాయింపులు లేని సంపూర్ణస్వాతంత్ర్యమే కావలయును. వారు పురుషులతో బాటు సర్వవిద్యలను సంపూర్ణముగ నభ్యసించుటకు హక్కు గల్గియుండవలెను అనుచుండిరి ... ఇందులకు కొట్టివేత్తే షణయులేదు ... స్త్రీ ... జానకి అంతము ను! స్త్రీప్రపంచము ... తగినదిగ ... అధ్యక్షురాలు చెప్పనారియ మీ స్థలముగు ... ల్యమునుండియు అన్ని ఆవస్థలయందును స్త్రీధర్మములు ... గ మారవలెనని యుండు ను ఒక్కసారి ఈసంస్కారము ... గలగక పోయినను కాల

క్రమేణ గలుగవచ్చును ఇందులకొక్కటి తప్పు తెలుపుకొనే మార్పుగావలయును అందులకుదగినటుల నాందోళనమును స్త్రీసంఘములు జరుపదగును కార్యక్రమము నిర్ణయించుకొనవదగును. విద్యావిషయములందు దగినశ్రద్ధవహింపదగును. అప్పుడువీరుకోరునట్టి మార్పు రాగలదు. [ఆంధ్రపత్రిక]

ఇదొక రహస్యము

(ఖమ్మంమెట్టు)

ఆంధ్రమహాసభను ఆహ్వానించినపిమ్మట నే సనాతనధర్మపరాయణుడును ఖమ్మంమెట్టు సనాతన పార్టీకి ముఖ్యనాయకుడును, ఖమ్మములో సభలుజరుగుచుండగా. తాలుకదారుగారివద్దకు నిమిష నిమిషమునకు ఫిర్యాదునకు వెళ్లువారిలో ప్రధానుడును అగు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన యజనయాజన అధ్యయన అధ్యాపకదాన ప్రతిగ్రహ షట్కర్మ నిరతులైన, మహారాజ రాజ............................సంతులుగారి మరదలు (తమ్మునిభార్య) రొమ్మిదిసం॥రములనుండి విధవత్వ మనుభవించిన యువతీలలామ తెనాలిలో వితంతు శరణాలయములో వితంతువివాహ సహాయక సంఘమువారియాజమాన్యమున పునర్వివాహ మాడినదనియు శ్రీపంతులుగారు తమ అంగీకారము చూపిరనియు అంగీకారములేనిచో, సనాతనధర్మశాస్త్ర ప్రకారము ఘటశ్రాద్ధాది ఉత్తరక్రియచేయువారై యుందురనియు. గ్రామములో పెద్దమనుసులవద్ద ప్రస్తావం లేచినది. నిజము తెలిసికొని మరల వ్రాసెదను.

ఇట్లు

మం॥ వెంకటేశ్వరరావు

సూచన

సంక్రాంతి పండుగ యగుటచే సోమవారము పత్రిక వెలువడదు.

గో. ప. స.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ పుష్య శు॥ ౭

గురువారము

ముఖ్యములైన కమిటీలు

౨౯ బహమన్ నాడు జరిగిన పురపాలక సంఘసమావేశములో కొన్ని ముఖ్యమైన ఉపసంఘములేర్పరుప బడినవి. వాటిలో ముఖ్యాతి ముఖ్యమైనది. పాలు, నెయ్యి. ఇతరఆహార పదార్థములనుగూర్చి నియోజించబడినది. మనదేశమందలి పెద్దపెద్ద ముఖ్యనగరములలో పాలు, నేయి మున్నగు ఆహారపదార్థములలో కల్తీ లేకుండునట్లు జాగ్రత్త చేయుటకై ప్రబలమైన ప్రజాభిప్రాయమున్న, ప్రభుత్వపు యేర్పాట్లునుఉన్నవి. మద్రాసు తర్వాతనగరమగు మనహైదరాబాదు నగరములో బహుకాలముగా ప్రజలు తాముకొను ఆహారపదార్థముల విషయమై శ్రద్ధవహించుటలేదు. జనసంఖ్య అధికముగానుండు నగరములలో అనలేవా తావరణము జనసమ్మర్దము లేనిచోట్లలోకంటె అనారోగ్య కరముగనుండును. దానికితోడు ఆహారపదార్థముల కల్తీలుకూడ చేరిన యిక చెప్పవలసినవని లేదు. ఈకల్తీలు ముఖ్యముగా రెండింటిలో స్పష్టముగ కనబడుచున్నవి. ఒకటినెయ్యి, రెండవదిపాలు. పాలలో కల్తీ క్షయరోగమునకు ఒక కారణమని పరిశోధనలు చేసిన ప్రసిద్ధులగు డాక్టర్లు చెప్పుచున్నారు. ఇట్లే నేతి కల్తీ వలనను అనేకరోగములు సంభవించుచున్నవి. జనులు సాధారణముగా ఏవస్తువును గాని తక్కువవెలకు కొనవలెనని చూచుచుందురు. మంచిసరకువెల కొంచెమెక్కువ కాబట్టి తాముతలచినంత బాధమురాదు, కాబట్టి వర్తకులు మంచిసరకులో కల్తీ కలుపు కుట్రపన్నుచున్నారు. ఈవిధముగా ఒకనగరములో నుండు జనులందరియొక్కయు ఆరోగ్యము కొలదిమంది లాభాపేక్షకు బలిచేయబడుచున్నది. ప్రజాభిప్రాయము మంచిజ్ఞానవంతమైనచో ప్రభుత్వాధికారులజోక్యము అవసరములేకయే యీలోపము సర్దుకొనగలదు. కాని అంత బలవంతమైన ప్రజాభిప్రాయము మననగరములో యిప్పుడు కానరాదు అందువల్ల ప్రజలతరఫున నగరక్షేమ విషయములను విచారించుటకై ఏర్పడిన పురపాలకసంఘమువారు యిట్టివిషయమునుగూర్చి వెంటనే యేర్పాటుచేయుట తప్పక అవసరమే. అయితే ఆహారపదార్థములలో కల్తీ పడకుండునట్లు చూచుటకు కల్తీ చేయువారిని శిక్షించుశాసనముండినచో చాలా అనుకూలము [illegible] డును. ఇట్టిశాసనమిప్పుడే లేని యున్నటు [illegible] పురపాలక సంఘమువారు యేగ [illegible] సనము నొకదానిని [illegible] ంపవలసివచ్చును

పొరపాటు

సంపుటము ౯ సంచిక ౬౭ లో జిల్లాల వార్తలలో "శిద్దిపేటపాఠశాలలో తెలుగువృద్ధికై యత్నము" అనుశీర్షిక క్రింద శిద్దిపేటవార్త ముగిసినతర్వాత "ప్లేగుపల్లభగవంతుడు" జప్తికివచ్చుట" అను చిన్నశీర్షిక గలదు. దీనిక్రిందివార్త శిద్దిపేటకుసంబంధించినది కాదు. ముగిలిగిద్దకు సంబంధించినది. సిద్దిపేటలో ప్లేగుగడబిడయేలేదు. అసలు ఈరెండవశీర్షిక క్రిందివార్తకును మొకటి పెద్దశీర్షిక క్రిందవార్తకును సంబంధమే లేదు. ఆ రెండవ శీర్షిక క్రింద "(విలేఖరి) ముగిలిగిద్ద; ౨౮-౩-౩౮" అని ఉంచవలసినదానిని పొరపాటు చే వదలినందుకు చింతించుచున్నాము. పాఠకులు మన్నించి యీతప్పు సవరించుకొందురుగాక !

సిద్దిపేటనుగూర్చి ప్లేగుమాటయే లేదు.

గో. ప. సం.

స్థానిక వార్తలు

రంజాను ప్రార్థనలు

మ. ఘ. వ. ప్రభువుగారు

౪ యిస్ఫందార్ ౧౩౪౫ ఫ. రోజా పొడుగ్గున మహాను వతవహించిన శ్రీనిజాం ప్రభువుగారు నమాజు చేయుటకు ఈదుగాకువచ్చియుండిరి. శ్రీవారు ఆక్కడికిపోవునమయమున రోడ్లయందు రక్షకశాఖవారి ఏర్పాటులు సరిగా నుండెను. ౧౧ ఘం॥కు శ్రీప్రభువుగారు దయచేసి నమాజుఅయినతరువాత తిర్గి గృహోన్ముఖులైరి.

ఈదుగాలో ప్రార్థన

హైద్రాబాద్ ౪ యిస్ఫందార్ ౧౩౪౫ సా॥ రోజాన ఈదుగా ప్రార్థనామందిరము, చక్కగా అలంకరింపబడియుండెను. పండుగనమాజుకొరకై సాంప్రదాయాను సారముగా పెద్దపెద్దప్రముఖులు విచ్చేయుచుండిరి. జనబాహుళ్యమువలన మిక్కిలి కిక్కిరిసియుండెను. ఈదుగా లోపలిభాగము జనసమూహముచే నిండినతరువాత బయటిభాగములో తక్కినవారికి ఏర్పాటుచేయించియుండిరి. ఒకవైపు రైల్వే బస్సులకు మరియొకవైపు టాంగాజట్కాబగ్గీ నాపుటకు, మరియు ఈసంవత్సరము ప్రత్యేకముగా సైకిళ్ల జాగరకరక్షై స్థలములనుఏర్పాటు చేసియుండిరి. పెద్దమనుష్యులకారులు, ఈదుగా ద్వారముదగ్గరకు వచ్చునట్లు సౌకర్యము చేయించియుండిరి. కమిషనరు లోపలికిముఖ్యముగా దయచేయుచుండిరి. ఇంతమించు ౧౦ గం. ౪౫ ని.లకు మతశాఖా కార్యదర్శిలగు శ్రీ నవాబుఅక్బర్ యార్జంగుబహదర్, నగరరక్షకశాఖాధిపతులగు శ్రీ॥ నవాబు రహమత్ యార్జంగు బహదర్ అపరాధపరిశోధకశాఖ మదద్ గారను శ్రీమౌల్వీ మహమూదుఅలీసా॥ వీరందరువిచ్చేసియుండిరి. ౧౦ గం. ౫౫ ని లకు నమాజుముగిసినతరువాత అందరును గృహాభిముఖులైరి.

హైద్రాబాద్ ౪ యిస్ఫందార్ ౧౩౪౫ సా॥ నవాబుసాలార్‌జంగు బహాదర్ గారు మెజెస్టిక్‌టాకీ సినిమాను సాపించిరి. సాయంత్రము అపరణభోజనము ఏర్పాటు చేసియుండెను. వాలు పలుచిత్రములను రంగులతో చక్కని చిత్రపటములతో విద్యుద్దీపములతో కాంతివంతముగానుండెను. ఆ టీసమయమున సాలార్ జంగుబహదర్ గారువిచ్చేసి మరియు యితరశవిమాధిపతులను శ్రీయుతబో రాజర్ మల్, శ్రీయుత మోతీలాల్ గారువచ్చి స్వాగతమను పుష్పమాలాలంకృతులజేసిరి. తమసరటికెట్లు ఆఫీసుచేరి టిక్కెట్లనిచ్చు ఆనుజ్ఞనొసగిరి ముఖ్యపటముల చూపించినతరువాత "రత్నకౌర్" ఆరంభించిరి. చూచుటకు దయచేసియుండిన పెద్దలలో కొంతమంది యీక్రిందివారుముఖ్యులుండిరి.

శ్రీయుత నవాబుఅఖ్తర్ జంగుబహదర్

,, నవాబు కాజంయార్జంగు బహదర్,

,, నవాబు రహమత్ యార్ జంగుబహదర్,

,, రాజాబహద్దర్ వెంకటరామారెడ్డిగారు,

రావలసిన

ఒకరి అణా మాఫి

జాగీరులో ఔదార్యము

నవాబుదోస్తుమహమ్మదుఖాన్‌సాహెబ్ జాగీరుదారుగారు తమతాలూకాలోయున్న మహీశా గ్రామాలయొక్క రయితులకు ౧౩౪౩ సాలులో నూటికి ౭౨ అ. ౪ చొప్పున మాఫీ చేసియుండిరి. ౧౩౪౪ఫసలీఖరీపులో గత ఖం. ప్రకారం మాఫీచేసిరని తెలియుచున్నది.

సర్ అక్బర్ హైదరిగారి పదవి హెచ్చింపు

మ. ఘ. వ. శ్రీ నిజాంప్రభువుగారి పర్మానుద్వారా ఆర్థికశాఖామంత్రులగు నవాబుశ్రీయుత హైదరునవాజ్‌జంగు బహదురుగారిపదవి యింకొ మూడుసంవత్సరములకొరకై హెచ్చింపబడినది.

పరారిదొంగలు పట్టుబడుట

హైద్రాబాదు సెంట్రల్ జేలునుండి మహమ్మదుఖాసీం, పాపారెడ్డి షేక్ యీముగ్గురు బహమన్ మొదటి తారీఖున పరారిఅయివుండిరి. అసఫ్‌నగరంపోలీసు అమీన్‌సా॥గారు పట్టుకొనిరని తెలియుచున్నది.

జాగీరుదారుగారి ఔదార్యము

౩యిస్ఫందార్ 1344సా॥ నవాబుమహమ్మదుజఫరొద్దిన్‌ఖాన్ జాగీర్దారు 1344ఫ.లో రైతులకష్టనివారణ మైకమజాగీరుసెం. కొండపల్లి తాలూకా కరీంనగరంలో పంటలులేక రైతులుమిక్కిలికష్టపడుచున్నారని తెలిసియీసంవత్సరమునకు ఖరీపుపన్నువసూలుకొరకై నూటికి ౧౨౦ రూపాయల చొప్పున మాఫీచేసి రైతులపైని దారము చూపించిరని తెలియుచున్నది.

వజీఫా

౭ యిస్ఫందార్ ౧౩౪౫ సా. న మ.ఘ.వ. నిజాంప్రభువుగారి సమక్షమందుమంత్రిపదవిలోనున్న నవాబుఅమీన్‌జంగుబహదుర ఉపకారవేతనము పెంపొందింపబడునని తెలియుచున్నది.

యాత్ర

విద్యాశాఖసైన్యశాఖమంత్రులగు శ్రీయుతనవాబుమసూదు బహదురుగారు తమయుకరాణితో హజ్‌కు వెళ్లగలరని తెలియుచున్నది.

ప్లేగురిపోర్టు

౩ యిస్ఫందార్ ౧౩౪౫ ఫ.

గౌలిగూడలో ఒక వ్యాధిగ్రస్తుడు, ఒకడుమరణించెను. శిద్దిఅంబరుబజారులో నొకడు వ్యాధిగ్రస్తుడైనాడు గౌలిపూరలో నొకడు. ధూలిపేటలోఒకడు, చార్మినార్‌లో ఒకడు మొత్తం ౦౫ వ్యాధిగ్రస్తులు. ఒకడుచచ్చెను.

గీతాజయంతినాటి విరాళములు

శ్రీయుత డాక్టరు పి. రమణయ్యగారు	౧౦ రూ
,, శ్రీవారణాసి వెంకటసుబ్బారావుగారు	౫ ,,
,, ఎస్. ఎం. సుబ్బారావుగారు	౨ ,,
,, నాంపల్లి గౌరీశంకరవర్మగారు	౧ ,,
,, దీక్షితులుగారు	౨ ,,
,, ఆర్. సుబ్బారావుగారు (ఆంధ్రబ్యాంకు)	౨ ,,
,, శర్మగారు ఆర్. పి.	౧ ,,
శ్రీమతి పురం రుక్మిణమ్మగారు	౧ ,,

మొత్తము ౨౪ రూ

పై సొమ్మును [illegible] ఖర్చు [illegible] వివరము [illegible] శర్మగారు [illegible].

...ఉన్నత పాఠశాల విరాళములు

శ్రీయుత శేషగిరి ... ౧౫ రూపా యలు విరాళముగ, శ్రీమతి లక్ష్మమ్మగారు ౫ రూపాయలును, శ్రీయుత మంత్రిప్రగడ రామచంద్రరావుగారు హైకోర్టు వకీలు తమచే వాగ్దత్తము చేయబడిన ౫౦ రూపాయిలలో ౧౦ రూపాయిలును, దయచేసి పాఠశాల కమిటీవారి కృతజ్ఞతకు పాత్రులైరి.

దాదాభాయి నౌరోజీస్మారకసంఘ వార్షికవిరాళము

కలారు ౨౦ రూపాయిలు పైసంఘపక్షమున సోత కాం కార్యదర్శికి పంపబడినవి. కృతజ్ఞతతో స్వీకరించ నైనది.

ఎన్నికల దావాలు

పురపాలకసంఘపు యెన్నికలగురించి కొన్ని దావాలు అదాలతు కఛేరీలో పెట్టబడెను. దానివిచారణ ఫిబ్రవరి నె లలో జరుగును.

సెలవు

నార్మాపేట మునిసిఫ్ మహబూబు అహమదుగారు నెలపై ఆయిదురోజుల సెలవు పుచ్చుకొనిరి. వారిస్థానమున గణపతిరావుగారు పనిచేయుదురు.

సంఘము

హైదరాబాదు పురపాలకసంఘపు అసోసియేషన్ ఏర్పరచబడినది: ఇందులో ఇరువదివక్క సంవత్సరము వయ స్సుగలవారు ఇల్లుగలవారలు, కిరాయిదారు లేక బి. ఏ. పరీ క్షయయిన విద్యార్థులు మెంబర్లుగాచేరవచ్చును. ఇతరవిషయ ములు యెల్. జే. ఘూము ఎండ్ కె. శర్మగార్లనుండి తెలు సుకొనవచ్చును.

చికిత్స

౧౨౦ పార్కులేను సికింద్రాబాదు చిదాయగారి ధ ర్మవైద్యశాలలో ౧౯౩౮ సంవత్సరమున ౩౭౯౯౬ రోగులు చికిత్స చేయబడిరి.

దానము

మహోపకారులైన అనంతపద్మస్వామిగారు, కింగు యెడ్వర్డు మెమోరియల్ వైద్యశాలకొరకు సికింద్రాబాదులో గృహము నర్పించుటకు వాగ్దానము చేసిరి. దీనిస్థాపన ఒక మెడికల్ ఆ ఫీసరుచేత గడచిన ఆదివారము సాయంత్రము చేయబడెను.

యువరాజుగారు

మోజంజా బహద్దరు. యువరాజుగారు రాయచూరు లో యెలక్ట్రిక్‌శాఖను స్థాపించుటకై ౧౧వజనవరి తేదిన వె ళ్లుదురు.

హెచ్చింపు

నవాబు అక్బరుయారజంగు బహద్దుర్ గారి ఉద్యోగ పరిమితిని మూడుసంవత్సరములకాలము హెచ్చింపు(తీవన్స్) చేసినట్లు తెలియబడుచున్నది.

ప్రయాణము

పిఠాపురముగారు ఇంగ్లండు వెళ్లుటకు సోమవారమురో జున బొంబాయివెళ్లిరి, వారిని పంపించుటకై రైలు ప్లాటుఫా రముపై చాలమంది సర్కారిఉద్యోగస్థులు, మాస్టరు గుంపు లుగుంపులుగా వచ్చిరి,

దర్బారు

ఈ మేదర్బారు ౧౬వజనవరి ఆదివారంరోజున యేర్పరచిన ట్లు తెలియుచున్నది. ప్రతిసంవత్సరము ప్రకారముగా జాగీరు దార్లు మరియు గొప్పగొప్ప ఉద్యోగస్థులు విందుకు రాగలరు.

సనాతనసభ

సంస్కర్తల నోళ్లుకట్టివేయుట

(విశేషరి)

ఖమ్మముమెట్టులో జరిగిన తృతీయాంధ్ర మహాసభానంతరము స నాతనపండితులగు మహామహోపాధ్యాయ శాస్త్రులవారిని కొందరు వైశ్యులు, వకీలులని సనాతన ధర్మోద్ధరణకై పాటుపడ ని శ్చయించి పిలిపించి ఒకరోజు అర్యపల్లివారి సత్రములో సభ సమావేశపరుచ పండితులవారు ఉపన్యాసవేదికనెక్కి దా దాపు ౧౦౦ సభ్యులుగల సభలో నిట్లుపన్యసించిరి:—

అయ్యలారా! నేడు నేను చెప్పుచున్న ఉపన్యాసము బా ల్యవివాహములవలని లాభములు, రజస్వలానంతర వివాహము లవలని అనర్థకములను గురించియై యున్నది. కావున తామెల్ల రు శ్రద్ధతో గమనించ ప్రార్థన.

అయ్యలారా! యిప్పుడు కొంతమంది అన్ని జాతులవా రు రజస్వలానంతర వివాహము చేయుట మంచిదనుచున్నా రు అట్లుచేయుటయే శాస్త్రసమ్మతమంటున్నారు కాని సమం జసము కాదు శాస్త్రసమ్మతము కాదు వినండి నామాటవినండి బాగావినండి దీనివలన వచ్చునష్టములేమిగలవో వినండి.

రజస్వలానంతర వివాహమువలన స్త్రీలు స్వేచ్ఛాచా రులై వరుని వరుడే తమయిష్టమువచ్చిన వారల పెండ్లియాడ నిచ్ఛగింతురు ౨. పురుషునికి లొంగరు. ౩. పతివ్రతత్వము నశించును. ఇష్టమైనంత పిల్లలు కనరు. ఇంకా చెప్పవలసినవి చాలాగలవు కాని మన ప్రాచీనులు శాస్త్రసమ్మతమైన బాల్యవివాహములనే అన్ని వర్ణములవారు చేయవలయునని శాసించిరి కాని క్షత్రియులు, రాజులు బాలామణులగుట వా రికంత గానిర్బంధించరైరి. బ్రాహ్మణ వైశ్యులకుమాత్రము తప్ప దనిరి. అందుచే మనవారలు నాటనుండి నేటివరకు ఆచరించు చున్నారు మనమట్లాచరించి మన సనాతనధర్మము నుద్ధరిం చుట శ్రేయస్కరమై యున్నది. గమనించుడీ. బాల్యవివాహములు చే యుటచే పురుషునికన్న స్త్రీలకు ఎనిమిదిరెట్లు కామము వ శించగలదు యనెట్లున్న, చిన్నతనములో వివాహముచేయుట వలన, భర్తయనిన వారికి భక్తిభయము, స్వాతంత్ర్యము నాటు కొనును. నగరములవారు స్వేచ్ఛాచారిణులు కాజాలరు. యేదియునుగాక, మనవారలు వారలచే యెన్ని నోములు వ్రతములు నోచించెదరు. అట్టివ్రతములలో పతియే దైవముగా జూడుమనియును, సర్వము పతిసేవ యితర దైవము లేదనియు పతికి ఆయురారోగ్యము కలుగునటుల కోరుమనియు చెప్పి యుందురు. అందుచేవారు ప్రతివ్రతలై తమ మహాత్మ్యముచే తమచనిపోయినభర్త లనుగూడ బ్రతికించుకొనిన సమర్థురాండ్రె యి, జగత్తున కీర్తిని గడించుదురు. ఇహపరసుఖములువారికి కరతలామలకము. అంతదూరమేందుకు సావిత్రిని ప్రతివ్రతయ గు సావిత్రీదేవికలదని నేజెప్పనక్కరలేదు. తామెల్లరకు తెలిసినదే యున్నదిగదా?

సభలో కరతాళములు మోగ నొక సంస్కర్తలేచి యి ట్లనినాడు.

సం. „అయ్యా! బాల్యవివాహములను గురించి తాము చెప్పుచు ఇంతకు రజస్వలానంతర వివాహము చేసుకొనిన సావిత్రియే నిదర్శనము అని చెప్పుటచే ఈ మీ సమ ర్థనము, సత్యవిరుద్ధమని తోచునది. కనుక, బాల్యవివాహము చే సుకొనినవారిలో నెవరైన అట్టివారున్న జూప ప్రార్థన”

సనాతనవకీలు ఏకదంతలేచి „అదుగువారెవరో, పండి తునివారణజేసుకొనదలచిన రేపటి ఉపన్యాసములో చేసుకొన వలయునేకాని ఈరోజుపండితులవారి కడు రాగూడదు. ఇది బ్రాహ్మణవైశ్యులకు చెప్పుచున్నారు” అని ఏకదంతులన్నా రు. సంస్కర్తలూర్కున్నారు.

చెవిలో గుసగుస మరొక సనాతనుడు

„సావిత్రి రజస్వలానంతర వివాహము చేసుకొనలేదు బాల్యవివాహము చేసుకొన్నదని. కాశీలో మహాపండితసభలో సిద్ధాంతమైనది మీకు తెలియదా” అన్నాడు,

సనాతనపండితుడు అయ్యలారావినండి. బాల్యవివాహ ములే శాస్త్రసమ్మతము. మానుండివివాహ కాలమున,మూడు రోజులు, బ్రాహ్మణభర్తలు,ఏకశయ్యపై పరుండవలయుననియు, ఆమూడురోజులు బ్రహ్మచర్యము చేయవలెనని యు శాస్త్రము చెప్పుచున్నది. ఇచటవిచారించవలసిన విషయమేమన, యు క్తవయస్కులైన భార్యాభర్తలు ఏకశయ్యపైనుండి బ్రహ్మ చర్యము చేయుట అసంభవము. అనుభవమారము, అందువలన మనమిచట గ్రహించవలసినదేమన, కౌమారహితులైనబాలబా లికలే ఇకర్తవ్యము నిర్వహించ సమర్థులు. అవ్వులుకాయలు నిశ్చలమున్నది” అని పండితులవారు తమధోవతినిసర్వి తం ద్రిలిపెదకొడుకే ముఖ్యుడు. తదితరకొడుకులు విమితమాత్రు లనుచుచెప్పుచు తమఉపన్యాసమును కలగూరగంపగా మార్చి వేసిరి.

రాయలుసీమ రాజకీయమహాసభ

సి. రామలింగారెడ్డిగారి స్వాగతోపన్యాసము

చిత్తూరు, జనవరి ౬:—

విష్ణునిపురమున సమావేశమైన రాయలసీమ రాజకీయస మావేశసందర్భమున అహ్వానసంఘాధ్యక్షతవహించిన శ్రీయు త కట్టమంచి రామలింగారెడ్డిగారు, ప్రతినిధులకు స్వాగతమొ సగుచు జాయింటుపార్లమెంటరీకమిటీవారిని వేదికమును, వి మర్శించి, త్యాగమూర్తులగు జాతీయమహాపురుషులను ప్రశంసించి, ప్రజలు కాంగ్రెసును బలపరుపవలెనని ప్రబోధించిరి.

ఉపన్యాసభాగములు క్రింద యొసగబడుచున్నవి.

„జాయింటుపార్లమెంటరీకమిటీ నివేదికమును తిరస్క రించవలసిన్నట, అవలంబించుపద్ధతు లెట్టి అనికొందరు ప్రశ్నించుచున్నారు. అవిషయము అయుధవిసర్జన సమస్యవలెనె చాలకిష్టమైనది.జా. పా. క. నివేదికను నిరాకరించిన, తరువాత, శాసనసభలనుగూడ బహిష్కరించెదరో? మంత్రిపదవులనుగూడ బహిష్కరింతురా? అనికొందరు ప్రశ్నించుచున్నారు. సాధార ణముగనిటుల ప్రశ్నించువారిలో చాలమంది కాంగ్రెసు శాసనసభల బహిష్కరించుకో తామపదవుల స్వీకరింపవలెనని అందురు.

కాంగ్రెసువారిని అసహాయోద్యమముల నిషేధమువారితో సమానపరచి ఒక్కమనముంచబడిన నాటి సభలకొంగిలించి తీసుకొనిపోయి తాము సభామందిరాన్ని చేరినారు. యీవిధంగా అనుసులమ రెండుమార్కులుకలసి సత్యాగ్రహ నిరోధనపు, స్వాతంత్ర్యసిద్ధిరుధని వారిశక్తి పోయినదని, గనుక కాంగ్రెసు వారివిషయములో చాలజాగ్రత్తగనుండవలెను. నూతన శాస నసభల బహిష్కరించుటకు ఇతరపక్షములవారుగూడా అం గీకరించితే, అటులఅంగీకరించుచూ జరిగిననాగ్దానమువిశ్వసిం పదగినదని కాంగ్రెసువారికి నమ్మకముగుదిరితే, బహిష్కార మువిషయము నప్పుడాలోచింపవచ్చును. అట్లుకానిచో శా సనసభల ప్రవేశించవలసియున్నది. మనదేశమునకేమైనను, ఇతరులు శాసనస భలనుంచే అధికారపదవుల సంపాదించినయెడల వారెటుల ప్రవర్తించెదరో, మనకు తెలిసినదే యున్నది. పోలీసుచర్యలనిర సించుటకు మదరాసుశాసనసభలో, పోలీసుగ్రాంటుమ తగ్గిం పవలెనని ప్రతిపాదనవచ్చినపుడు, మంత్రులు— తాము తటస్థ ముగనుండినచో. అటులైననూకొనలేదు. తామును తమ పక్షమునుగూడ, బహిరంగముగా తగ్గింపు ప్రతిపాదనను ఎది ర్చి, పోలీసుచర్యలను సమర్థించుటకుఅహమహమికతో ప్రవ ర్తించిరి. అట్టిదర్యలు అవమానకరములైనట్టి జాతికినోచని, ఇట్టిపరిస్థితులలో దేశమెటులన్నను ఎదుర్కొనవలసియుండును. పరిస్థితు లు, మరియును, వేసుకొన్నట్టి అనునటులుండి ప్రతి బ్రా హ్మణుడు కాంగ్రెసువాదులు శ్రీకృష్ణ అని సమర్థించుకొనగలిగె దరవిని మ్యాచుచున్నారు. అఖిలభారత నాయకులు చాలప్రతిభా వంతులు. భోగనాయకులుగారు. వారినియించిన త్యాగమూర్తు లు, ప్రపంచమునకిపుడే దేశమునకులేదు. అట్టిప్రతిభాశాలు రును త్యాగమూర్తులునగు నాయకులగల్గియుండుట మనఅదృ ష్టము. వారియనుచరులలో కొందరట్టివారు కాకపోవచ్చును. కానివారైనను. అఖిలభారతనాయకుల ఆజ్ఞలకును, శిక్షణము నకును లోబడి పనిచేయగలరని యుండరేగాని స్వతంత్రించి వ్యవ హరించుటకుపీలులేదు. కనుక నారివలన దేశమునకేవిధమగునష్ట ముసగలుగజాలదు. భారతదేశమునిపుడున్న పక్షములలో కెల్లవిక్కువ త్యాగసంతతము, సత్యసంపన్నమునగు కాంగ్రెసును ప్రజలెన్నివిధములను బలపరుపవలెను.

రామలింగారెడ్డిగారు ముగించుచు, ప్రజలుతమబలమును వృద్ధిచేసుకొనవలెనని హెచ్చరించిరి. ప్రతివారును గాంధీటోపీ లను ధరింపవలెనని గోరిరి. రాయలసీమ శాసన సభ్యులకం టె, దేశసేవాపరాయణులును, జాతీయశక్తికి మూలాధారులు నగు కాంగ్రెసువలంటీర్లపై నెక్కుడుఅభిమానమును గౌ రవముగచ్చరచి ఆదరింపవలెననిరి సభలందు జైయుసుభోజన ముల నేర్పరచి కారాగారవాసమునకేమియో ప్రజలందరును భవపూర్వముగ ఇలసికొనవలెనని హెచ్చరించిరి; గ్రామక లాభివృద్ధికి ప్రతివారును తోడ్పడవలెనని ప్రబోధించుచు మ హాత్ముడు గ్రామపరిశ్రమాభివృద్ధికి సూచించిన కార్యక్రమ ము నాచరింపవలెనని గోరిరి. విద్యార్థులు అవకాశములభించి నపుడు గ్రామములకు గ్రామములలో విజ్ఞానప్రచార మొన ర్చి వారిపన్నుల నెల్లింపుము తమకునివ్యాసౌకర్యముల నొసగి నందుకు కృతజ్ఞతాపూర్వకముగ సేవయొనర్పవలెనని గో ప్రజలలో విశ్వాసము నెలకొల్పుటకు పాటుపడవలెనని గోరిరి.”

ఫలవ్యాపార సంఘము

అక్నో, జనవరి ౪:—

సంయుక్త రాష్ట్రములోని ఫలములపంటను అభివృద్ధిచేయుటకై ఒకబోర్డు ఏర్పడినది; ఆబోర్డువారు ఒకబహిరంగ సభజరిపిరి తాలూకాదారులును అనేకు వచ్చియుండిరి.

ఫలోత్పత్తిబోర్డు అధ్యక్షులును వ్యావసాయిక శాఖాంగ డైరెక్టరును అగు పి. జి ఆలనుగారు ఆబోర్డువారి యాశయములను వివరించిరి. రాష్ట్రమందలి పండ్ల పరిశ్రమను పెంపొందించి వాణిజ్యపద్ధతులమీద యున్నతస్థితికి దేవలెనని అబోర్డువారి కోరికయని వారు తెలిపిరి. ఈకార్యము జయప్రదముగ జరుగవలయునేని జిల్లాసంఘములు ఏర్పడవలెనని వారు తెలిపిరి. మంత్రిగారి కోరికమీద అక్నోజిల్లా ఫలోత్పత్తి సంఘము పలువదిమంది సభ్యులతో స్థాపింపబడెను.

తిరువాన్కూరు మహారాజును మోసగించుట

కలకత్తా జనవరి ౬

బెంగుళూరినుండి వచ్చితినని తెలిపియుండిన హార్డి ఫోరిస్టుసు, డిసెంబరు నెల 18వ తేదిని ధనవంతుఁడని తిరువాన్కూరు మహారాజాగారిని మోసపుచ్చుటకు యత్నించినవిషయము యథార్థమని జెప్పి నేరస్థుఁడనియు ప్రిధానరాజధాని మేజస్ట్రేటు యస్. కె. సిన్హాగారియెదుట ఒప్పుకొనినందుచేత ౬ నెలల కఠినశిక్షయును రూ|| 500 జుర్మానాయును కలకత్తాలోని రాజధాని ప్రిధాన మేజస్ట్రేటుగారిచే శిక్షవిధింపబడెను.

తిరువాన్కూరి మహారాజాగారి ప్రయివేటు సెక్రటరీగారు యీక్రిందివిధముగ సాక్ష్యమునిచ్చిరి:—

రాజప్రతినిధిగారి యింటినుండి వచ్చినట్లుండిన టెలిఫోను వార్త నాకువచ్చినది ముసాఫరుల మున మహారాజాగారు రాజప్రతినిధిని సందర్శింప కోయుచున్నవియు. ఇంగ్లాండునకు పోవుచున్న ఒక ఆంగ్లేయుండియును విలియమ్సు అనువానికి రాజప్రతినిధిగారు ఆర్థిక సహాయము నొసఁగు మీరునద్దుకుంపుచున్నారు. కావున కొంతసహాయ పడవలెననియు ఆ టెలిఫోనువార్తమూలముగ నాకు తెలియజేయబడెను. విలియమ్సు వచ్చినవెంటనే రూ|| 500 లనాయనకు వలసెనని యీవార్తలనుబట్టి తిరువాన్కూరు మహారాజాగారు వుత్తరువుజేసిరి. పిదపముద్దాయి నావద్దకువచ్చి తాను విలియమ్సు అని తెలుపుకొనెను. ముద్దాయినరాజప్రతినిధిగారియింటికి తీసుకొనిపొవుచుండగ రాస్తామీఁద యీదుగల ఉరఖక్లబ్బువద్ద ఏదోయొక నెపముచే కొన్నినిమిషములలో వస్తునని మోటారుబండిలో మందుబాద్దాయి వెళ్లెను. అతనిపోకడలు నాకు తెలియలేదు. పదిదినములకు ఆతఁడు చిక్కియుండెనుకాని పిదప అరెస్టుచేయబడెను; అంగరక్షకభటుడు వానినిగుర్తించెను. (అ. ప్రె.)

భూమిశిస్తు ఆదాయపుపన్నుగా మారవలెను

రైతుసంఘములు విజృంభించవలెను

౪ వ ఆంధ్రరాష్ట్ర రైతుమహాజనసభలో అధ్యక్షోపన్యాసము

విశాఖపట్టణములో ౨౯-౧౨-౩౪ నాడు సమావేశమైన పైచెప్పినసభలో అధ్యక్షతవహించిన కల్లూరు సుబ్బారావుగారి వ్యాసమునుండి క్రిందిభాగము ముద్రించుచున్నాము. ఇవి, ఆంధ్రపత్రికనుండి గ్రహించబడినవి.

సర్వమునకు వ్యవసాయముపై ఆధారపడియున్న భారతజాతి అభ్యుదయమునకు రైతుసంఘములు జీవగర్రలు.

వ్యవసాయము ప్రత్యేకవ్యక్తులకు సంబంధించిన స్వార్థవృత్తిమాత్రమే గాదు. జాతీయశ్రేయమునకు వ్యవసాయాభివృద్ధియే పరమావధి. దేశములోని ప్రజల జీవనముల పోషించునదియేగాక సర్వపరిశ్రమలకు సాధారభూతమైన పరిశ్రమ వ్యవసాయము. యంత్రములు వస్తువుల నుత్పత్తి చేయుశక్తి లేనివి. వస్తువులకు రూపభేదము కలిగించుటకన్న అవి చేయదగినదిలేదు. ముడివస్తువుల నుత్పత్తి చేయుచున్న పరిశ్రమలు కొనసాగవు. వస్తూత్పత్తి కొరవడిన వాణిజ్యము స్తంభించుచున్నది. ఆర్థికజీవన సర్వస్వమునకు వ్యవసాయమే పునాది. మిగులుమిక్కిలి భరతవర్షమున ప్రభుత్వ నిర్వహణవ్యయము చెల్లు నెత్తినమోసి భరించునది వ్యవసాయము. కనుక భారతజాతి స్వయాపనాళనము బొందక సజీవముగ నుండుటకు కిచ్చగించునేని, భారతీయులెల్లరును ప్రజలతరపున రాజకీయము నిర్వహించు ప్రభుత్వమును ఏకముఖముగ వ్యవసాయ కళాసంరక్షణము గావించుట ప్రథమధర్మము. లేనిచో మన మూ చేదాయనూచించిన చందమున రయితులనిస్సహాయ్యరూపము విరువుడుగప్పిన ఆర్థిక విప్లవాగ్ని కరథములు ప్రజ్వరిల్లి, సర్వము నాహుతిగోను నేమోయని నేను హెచ్చరించుచున్నాను.

కర్తవ్యమేమి

కర్తవ్యము జంపుగొంకులేని వ్యవసాయాభివృద్ధి. ఇక్కడక్కడ అతుకులు వేయుటకాదు. సర్వతోముఖాభివృద్ధి నిశ్చలసంకల్పముచే వెనుకంజ వేయక కొనసాగించుటే ప్రభుత్వధర్మము.

1. వ్యవసాయపు ఖర్చు లెచ్చాలపరిశీలించి నిరర్థకవ్యయములు తగ్గించుట; నూత్నసాధనసామగ్రిని ఉపయోగించుట మున్నగునవి.

2. వ్యవసాయమునకు కావలసిన విషయములు సుబోధకములగునట్లు పలువిధ విద్యాభ్యాసము నేర్పరచుట,

3. సేద్యము చేయు రయితుల భూస్వామ్య స్వరూపమును నిర్వచించి స్థిరపరచుట. అనగా (1) రయితునకు ప్రభుత్వమునకును సంబంధము. (2) రయితుసర్కారులకు నడుమనున్న మధ్యస్థులకును గలసంబంధము.

4. పన్నులబరువు తగ్గించుట.

5. వస్తూత్పత్తిని హెచ్చించి ప్రపంచపు పోటీనుండి రక్షించుటకై వల యునుంకములు విరాళములనిచ్చి ఆర్థికస్థితిని ఆమూలనంచు పెట్టుట.

6 వ్యవసాయపరిశ్రమ లాభకరముగునట్లు సంస్కరించుట. పంటల విక్రయవసతుల నేర్పరచుట

7. పశుధనాభివృద్ధి, గృహపరిశ్రమల పెంపు, పంటల చీడపీడల నివారణము.

8. యానసౌకర్యములు.

9. కళాపరిశోధన.

10. వ్యవసాయ కళాభివృద్ధి సంఘసంస్థాపనము.

అప్పులబరువు తొలగించుట

ఇవి ఆవశ్యకకర్తవ్యములని రాయల్ కమీషను సూచించి సుమారు ఆరేండ్లు గడచినవి. జరిగిన కార్యకలాపము కడుస్వల్పము: అగ్రికల్చరల్ రీసర్చి కౌన్సిలు ఏర్పాటయినది నిజమే, మార్కెటింగు ఆఫీసర్ల నియామకము జరుగుచున్నది; కాని వ్యవసాయాభివృద్ధిని కుంటుపరచుచున్న నిరుత్సాహమును బోగొట్టి ఉత్సాహము ప్రతిష్ఠించు ప్రధానకార్యకలాపము ఇంకను మొదలుపెట్టకపోవుట శోచనీయము. పయిన సూచింపబడిన కార్యకలాపమున గల అంశములన్నిటిని విపులీకరించుట గాపనిగాని ఒకటిరెండు ప్రధానవిషయముల నొకింత విశదీకరింపదగినవి గలవు.

పన్నులబరువు భూస్వామ్యవిధానము

రయితుచెల్లించు భూమిశిస్తు: భూమిశిస్తు ౧౯౦౦-౧ నుండి ఇప్పటికి ౨౪ కోట్లనుండి ౩౬ కోట్లకు పెరిగినదని మున్నే సూచించినాను. ఆంధ్రదేశమున రెండురకాలు శిస్తువిధానములు కలవు (౧) జమీందారీబందోబస్తు (౨) రయితువారీ బందోబస్తు. బందోబస్తు విధానము సంతయు నింకనువివరించుటకావసరము. జమీందారీలలో రయితులనుభవించుచున్న కష్టములు చెప్పనలవికావు. జమీందారు సర్కారువారికను రయితులకును నడుమనున్న మధ్యస్థులు. మున్ను, సర్కారుగుత్త ఇజారాదారుగనుండియో, లేక రాజవంశములో నుండినవారుగ నుండుటచేతనో, కొకసాళిము గార్డ్గా నుండుటవల్లనో, మరియు బ్రిటీషుసామ్రాజ్యనిర్మాణమున సాయమొనర్చి బహుమానము లబడసిన కారణముననో జమీందారీలు జారీలోనికివచ్చినవి. తొలుదొల్త జమీందార్లు చెల్లింపదగినశిస్తు నికరములేక ఒకసంవత్సరము, ౩ సంవత్సరాలు, ౫ సంవత్సరాలు, గడువులతో కౌల్లిచ్చుచుండిరి. తరువాత రయితులనుండి వసూలుచేయు గుత్తలలో మూడింట రెండుపాళ్ళని నిర్ణయముచేయబడినది. భూస్వామ్యమే బ్రతుకుతెరువుగనుక సేద్యముచేయు రయితులకు భూములను సాగునకిచ్చి, గుత్తలను సర్కారునకు తాము చెల్లించునంతకన్న ఎక్కువకు త్రిడిపెట్టి వసూలుచేసికొనిరివారు. సేద్యముచేయు రయితులకు భూములలో హక్కులేదు. ఎంతకాలము సాగుబడికియ్యబడినదో అంతవరకే అతని హక్కు. తాకట్టుపెట్టుటకు, విక్రయించుటకు అధికారములేదు. ఇష్టమువచ్చినపుడు రయితును భూమినుండి వెళ్ళగొట్టవచ్చును. ఆకారణమున జమీందారు చెప్పదెంత అడిగిన అంతయిచ్చితీరవలసినదే. రొక్కపుగుత్త, ధాన్యము, మేకపోతలు, వజరానాలు, మామ్పదలసుములు, ముచ్చెలికసుములు, మున్నగునవి. రయితుబ్రతుకు [Estate Land Act.] వచ్చినతరువాత రయితునకు అనుభవహక్కు నిర్ణయింపబడినది గాని, ఆహక్కుబడయుటకు కొలపరిమితియుండుటచే జమీందార్లు చాలకాలము ఒకపాల రయితు స్వాధీనమునుంచక చట్టమునుగడు నేర్పుతో నుల్లంఘించుచు, రయితులనుండి ధనమురలసినంత లాగుచున్నారు. పొలములు సర్వే చేయబడియుండుటయు లేదు. కనుక విస్తీర్ణము నికరముగ తెలియుటయు రయితులకు సాధ్యము కానిపని. గుత్తలనిర్ణయముగూడ జమీందారియిష్టము. న్యాయమైనగుత్తలేకాక వెళ్ళేవుపేరుల నెన్నొకట్టుబడులను విధించేయుటయు గలదు. [Estate Land Act.] సంస్కరింపబడినది కాని అది యిరయితులకు వంతినంతరక్షణ మొసగుచున్నదని చెప్పుటకవిలులేదు కాని గ్రుడ్డికన్న మెల్ల మేలు రయితుయొక్క విషాదస్థితి తొలగుగాక జమీందారీలయందు వ్యవసాయమురయితులకు పురస్కరింపబడజాలదు మరియు పెక్కండ్రు జమీందారులువచ్చిన కొలదు గుత్తల భూమ్యభివృద్ధికి వినియోగింపక, నగరములందు భోగలాలసత్వమునకు వెచ్చించి అప్పులపాలగుటయు కటస్థించినది జమీందారీపద్ధతి రయితులఅభివృద్ధికి కంటకము. వ్యవసాయ కళాభివృద్ధికి చీడ. మరియు జమీందార్లకుగూడ తలబరువు.

రయితువారీసెటిల్మెంటు కథగూడ పెద్దది. ఒకటిరెండు ప్రధానలోపముల నిందు సూచించుచున్నాను. మొదటి మార్పు: ధాన్యపుశిస్తునుండి రొక్కపుశిస్తుగ మార్పుటవలన రయితుతనపంటను తక్కువధరలకు అమ్మకోవలసిన స్థితిఏర్పడినది. మరియు రొక్కపుశిస్తురేటు, ధాన్యపు అవరేజి వెలలపై నిర్ణయింపబడుచున్నది కనుకధర తక్కువయినపుడు రయితునష్టపడియైనను శిస్తుఎక్కువగ సర్కారునకు చెల్లించుట తప్పనిసరియయినది. అయ్యెడల రయితునకు పెద్దబరువై, అప్పుల త్రోవచూపుచున్నది రెండవది, పూర్వకాలమున సాగుబడిపయిన పన్నుఇప్పుడు భూమి హక్కుపైనపన్ను. పట్టాఇన్నచాలు. సాగినపన్నే సాగకబీడువిడిచినా పన్నేరివిధపద్ధతి కలదంటారుకాని. అదిపొందుటకరవుని వాల్లోగానుకరము కానిపని, గ్రామోద్యోగులాదిగాగల రెవిన్యూఅధికారులు కేంద్రప్రభుత్వమునకు లోనయినవారు. తొల్లింటివలెగ్రామసంఘానికి చెందినవారుకారు, కనుకశిస్తుఎక్కువ వసూలుచేయుట స్వార్థప్రయోజనకారి. తుజరాగడించుట సుళువు. పాటుబడినదానికి పన్నుయినచో, సాగులేనిభూమికి అనుగకనే ముజరా. శిస్తునిర్ణయము నికరపుపంటలో 1/3 పాలు, కొన్నాళ్ళకునాతి సగము, యిప్పుడుకొన్నియెడల 1/8 భాగము కొన్నియెడలసగము కానినికరపుపంటనిర్ణయించుటలో వ్యవసాయపుఖర్చుల అంచనా సెటిల్మెంటు ఆఫీసరుగారియిష్టము. ఖర్చులలో రైతుకుటుంబపు ఖర్చులెచ్చాలుచేరవు. ఎద్దులమున్నగువాని పెట్టుబడిపై వడ్డీలేక డిప్రీషియేషను (తరుగు) చేర్చబడుటలేదు. మరియుధాన్యపురేటు తక్కువ. ధరల నిర్ణయముకష్టకాలమునుతీసివేసి అంత ముఖ్యరేటుల లెక్క. ఆకారణమున వేసినపన్ను మూడవభాగమయినను నిక్కముగ సగమునునించునంతహెచ్చు. ఇది యిప్పటియొండ్లకొకసారి మార్పబడిన. రీసెటిల్మెంటులు ఇంకాశిస్తు హెచ్చునకే కాని తగ్గుదలకుకాదు తెలుసుకోలేను. శాశ్వతమయిన శిస్తునిర్ణయము వలన, రయితుల పరిశ్రమలఫలము సర్కారునకు చెందుటచే అసంతృప్తికి త్రోవచూపుచున్నది. పైపెచ్చు సెటిల్మెంటు రేట్లు ఒకతడి సర్కారు జలాధారము నుపయోగించి చాలు. పూర్తి సిటిసేతప్పు. తోటపంటలపట్టున శిస్తురెండింతలు; రెండున్నరింతలు. సాగు రివిన్యూవిధానమునగల మర్మమెన్నియ్యో ఒక బి. ఎ. బి. యల్. చదివిన వకీలయినా, కరణముయ్యా నాశయింపనున్న, తానచ్చపలసినశిస్తు నికరముగా తెలియలేదు. పైసంవత్సరాలలో చనిపోయిన మాటురయితుల దీనావస్థ అనుభవించినవారికే తెలియగలదు.

ఇంతేగాక ఉప్పుపన్ను, అగ్గిపెట్టెలపన్ను, ఇతరవస్తువులమోదవిధింపబడు పరోక్షపునుంకములు నీరయితుల జీవనమును నిర్బంధముగలేయుచున్నవి. త్రవ్వక బావినుండి తీసికొను కిరోసనాయిల్ మొదలగువానిపై పన్నులవలన గిరాకీ అమ్మ

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు:—బొంబాయి

బ్రాంచీలు.—అహమ్మదాబాదు; అమృతసరు; ఆగ్రా; ఔరంగాబాదు; కలకత్తా; కానుపూరు; ఢిల్లీ; గోరఖ్పూరు; హాపూరు; హైదరాబాదు-దక్కను; హైదరాబాదు-సింధు; జాల్నా; జలగాం; కరాచి; లాహోరు; లాటూరు; లక్నో; లయల్పూరు; రంగూను; రాయచూరు; షైలు; శంకర్ చెరువు; సికింద్రాబాదు; సూరతు; వరంగల్లు.

ఇంతేగాక యింకను ౩౦ పేఆఫీసులు ఉన్నవి.

౧౫—౧౧—౧౯౩౪ నాడు లెక్కలలోనుండిన

అప్పులు		ఆస్తి	
వాటాలు కైకొనబడిన మూలధనము...	రూ ౩,౩౬,౦౦,౦౦౦	నగదు ప్రోకెట్లు, ప్రభుత్వముపై ఓవరుడ్రాఫ్టులు, ఇతరములైన అధరైజ్డు సెక్యూరిటీలు.	రూ. ౩,౯౫,౫౫,౦౦౦
చెల్లింపబడిన మూలధనపువాటాలు...	రూ ౧,౬౭,౦౦,౦౦౦	ప్రభుత్వపు, మరియు యితర సెక్యూరిటీలపై అప్పులు	రూ. ౩,౫౪,౨౮,౦౦౦
రిజర్వు మరియు కంటిజంటు ఫండు	రూ ౭౦,౦౦,౦౦౦	డిస్కౌంటుచేయబడిన బిల్లులు ...	రూ. ౨౮,౩౫,౦౦౦
డిపాజిట్లు, బ్యాంకులకును, చెల్లింపదగిన బిల్లులకును, యింకను యితరములకును సంబంధించిన అప్పు	రూ ౨౫,౦౫,౯౦,౦౦౦	భూములు, బిల్డింగులు	౧,౧౫,౦౭,౦౦౦
బ్రాంచిలెక్కల సర్దుబాటులతో నివిధములు	రూ ౩,౦౦,౦౭,౦౦౦	బ్రాంచిలెక్కల సర్దుబాట్లతోసహా వివిధములు	రూ. ౨,౩౩,౧౮,౦౦౦
		దగ్గఱను, బ్యాంకులలోను, యుద్ధపుఅప్పులబాండు రూపమునను, గవర్నమెంటు పేపరు రూపమునను, ట్రెజరీబిల్లుల రూపమునను, వాటాలరూపమునను, డిబెంచర్ల రూపమునను. ఇతరరూపమున నున్నవి ...	రు. ౧౯,౬౭,౫౫,౦౦౦
	రూ. ౩౦,౮౩,౯౩౦౦౦		రు. ౩౦,౮౩,౯౭,౦౦౦.

ప్రతివిధమైనమారకము, బ్యాంకింగువ్యాపారము జరుపబడును.

ఇ. థామస్,
ఏజంటు,
హైదరాబాదు—దక్కను బ్రాంచి.

బహుజాతులనశించినది. ఎవరిపైపన్ను వేసినా న్యాయమున్నదికొని అపూటుబతెలుసుకొనలేక అదుసెలలవసపడి. ఆప్పుపప్పులజేసి, జాటికల్లపు అన్నము జెల్లి సరరక్షించు వీరుపేదరయితులనుండి ఇన్ని పన్నులు వసూలుచేయుట మహా విషాదకరము.

భూమిశిస్తు ఆదాయపు పన్నుగమార్చుట ప్రథమకర్తవ్యము; పిమ్మట భూమిశిస్తుగూడ విలకన సేద్యముచేయు రయితుల పొలము అత్యల్పము. కుటుంబజీవనమునకే చాలీచాలవిది: నూరొక్లఎకరములుగల భూస్వాముల ఆదాయమువలె ఆదాయపుపన్ను లేదు. మొదటిరకము వారినుండి భూమిశిస్తు వసూలుచేయుట జీకరకమని గ్రహించుడు. క్రమక్రమముగ వతేదు ఆస్వలపొలగుట పరిణామముగనుక, వ్యవసాయపు రాబడిపయిన పన్ను విధించుట న్యాయము. ఫ్రాంసులో భూమిశిస్తు లేటు నూటికి ౧౦ ఇటలీలోమాడి నూటకిపదికొని యిండియాలో [illegible] మాత్రము ఒక్కటే యయునను. విదేశములందు వ్యవసాయపురాబడిపన్ను వసూలు చేయబడుటవలన స్వల్పభూమిగల కర్షకులపయి ఆదనపుపన్ను బహుదుష రక్షింపబడుచున్నారు. మన ప్రభుత్వము వారేల ఫ్రాంసుఇటలీలవిధానము నవలంబింపరాదు? మనదేశమునయున్న భూస్వాములనుండిన్ని, భూస్వాములను సేద్యముచేయు రైతులకును నడుమనున్న మధ్యస్థులగు కౌలుదారులనుండిన్ని, ఆదాయపుపన్ను వసూలుచేసినయెడల వ్యవసాయ కళాభివృద్ధికి జీవగర్రలయునకర్షకులను, ఒకపంటపండినంతనే కరవుకుండలకాలి మసియగుచున్న కృషీవలులను, మనిషిని తెగిజను అప్పులనుండిన్ని, అకాలమరణముల నుండిన్ని రక్షింపనగునుగదా! దీనస రొక్కముకష్టముగలుగదు. తక్కువయిన శిస్తులో చాలవరకు రాబడిపన్నులనుండి వసూలుకావచ్చును. జె.పి.సి. రిపోర్టులో వ్యవసాయపురాబడిమీద పన్ను విధింపవలెనని సూచన ఉన్నది; కాని, భూమిశిస్తుతగ్గించుసూచనగాని, అనర్థకమయిన స్వల్పభూస్వామ్యము నుండి పన్ను వసూలుచేయరాదనిగాని లేదు. ఇనుక ఈ శిస్తులకు ఇదిఒకటి తోడుగాబోలు.

రక్షణ సుంకములు

వ్యవసాయవస్తూత్పత్తిని పోషించుట రక్షణ సుంకాల నవిధించి విరాళములనిచ్చుట నేటిపాశ్చాత్యప్రభుత్వాల ప్రథమధర్మమయియున్నది. కాని ఎక్కడలేని అర్థధర్మసూత్రాలు భారతీయులకేఅడ్డు. నిదర్శనముల ఒకటిరెంటిని సూచించుచున్నాను. జాపానుకెక్కరమున్న జాతీయసర్కరను ఎట్లుపెరుగుటకేకుండాచేయగల్గినది మీకు తెలిసినదే. అది ప్రాబడిన మాటయేమి. ఆస్ట్రేలియాలో వేసుకొనగ పంటకు ప్రభుత్వము వారిచ్చువిరాళము, ఇంగ్లాండులో పాలుకష్టముకై బ్రిటీషు ప్రభుత్వము విధించిన పాలకష్టయిచట్టపువిధులు. ప్రజెటెల్ కాఫి వేలలనిర్ణయించుశాసనము, అమెరికాలోని బోగుచార చర్మ, జన్మదేశోత్పత్తియగు అహారపదార్థముల పోషణకయి. మనదియన్ని నిషేధింప. విధింపబడినసుంకములచట్టము; ఇవి నేటిమాటలు. కానీమన ప్రభుత్వానికి ఇవిగిట్టవివి సయాం హాంకాంగు బియ్యము దిగుమతివలన ఇచ్చటిమన దానుచిన్నధరలు పడిపోయినవి. దిక్కులేని జిల్లులయ్యుఘోషించినా ప్రభుత్వము వారు చలించినట్లు వెనుకంజవేయుటవిచిత్రము. స్వాతంత్ర్య వాణిజ్యమునుగాలికివిడచి, రక్షణవిధానమును అవలంబించి ఇంగ్లాండు న ఇండియాపట్టున అపథ్యసమంజసము కొదవటచిత్రములో కెల్లచిత్రము.

భూస్వామ్య సంస్కరణము

వ్యవసాయము లాభకారియగుటకు నంతరిగినుట, ఇందుముఖ్యమైనకొరతగినది భూస్వామ్యవిధానము. నేటి రయితుల పొలము పెక్కుకొలనులచే ఛిన్నాభిన్నములయి మూలకొక్కటిపడియుండుటచేత నూతనసాధనోపకరణములనుపయోగించిఉత్పత్తిని హెచ్చించుటకవీలులేక సేద్యపుఖర్చు హెచ్చాయెక్కువయి రైతులంబడుచున్నారు. కనుక ఛిన్నాభిన్నమయియున్న పొలములన్నిటినిచేర్చి ఒక్కచోట తగినంత జవాను రయితునకిచ్చుట ముఖ్యసంస్కరణము. దీనికి [illegible] ఇంకొకటి రయితునకు ఆర్థికముగ లాభించునంత విస్తీర్ణముగ పొలమును సేకరించియిచ్చుట. దీనినే Creation of Economic holdings అందురు. నాగరిక ప్రభుత్వము లెన్నటికి చట్టబద్ధమిచే స్వల్పభూస్వామ్య [illegible] వ్యవసాయక ఔన్నత్యస్థిరమార్గదర్శకములయినవి. [illegible] భూస్వామ్య విధానము మనకొరతగ్గుటకు [illegible] విధానము ఏలఅవలంబించుదురో తెలియదు.

౧౮,౦౦౦ ౧౯౧౯ నా సంవత్సరము ప్రభుత్వ శాసనముచే స్వల్పభూస్వామ్యము [illegible] పోషింపబడినది. [illegible] సూత్రములనవలంబించి [illegible] భూస్వామ్యము [illegible] పంచిపెట్టబడెను. ప్రభుత్వశాసనము చే [illegible] (Land Trans fer Associations) స్థాపింపబడినవి. ౧౦౦ ఎకరములకంటె మించినపొలములుగల భూస్వాములనుండి కొంతభూమి [illegible] భాగములుగజేసి రయితులకు యిచ్చు అధికారముగలవి [illegible]. ఆవిధి న్యాయభిన్నములు [illegible] దాసాధీనవిక్రయములపట్ల కొన్ని నిర్బంధము లేర్పరుపబడినవి [illegible]

సుండదలు అపొలమును పంచుకొనక ఒకనికి విడిచి తమవాక్కువిడుదలకు కొంతమూల్యమును బడయుటవిధి

డెన్మార్కు సాగుచేయని భూస్వాములు నేతులసాగుకూడదిక్కు. సాగుచేయు కౌలుదార్లు పొలముగొనిచ్చగించినచో ప్రభుత్వముపాలమువెలలో ౯/౧౦ భాగము అప్పునుండి ౪౹౨ వడ్డితో నూరేండ్లువాయిదాతో క్రయధనం సహకారసంఘాలమూలమున స్వయముగను ధనసహాయము నిచ్చినది. ఐర్లాండ్ లో ఒక్క భూస్వామికి ౭౫ నుండి ౧౫౦ ఎకరములకన్న ఎక్కువపొలముండరాదని రాజశాసనము. రుమేనియాలో ౫౦లక్షలఎకరముల పొలమును భూస్వాములనుండికొని రయితులకు పంచిపెట్టబడినది. పెద్దపొలాల పట్టాదారులజమీను దేశములగల పొలములలో మాటికి రాదు.

స్కాట్లండులో ౫౦ ఎకరాలకు మించినపొలమును ప్రభుత్వమువారుకొని స్వల్పభూస్వాములకివ్వనగునవి శాసనమున్నది. పోలెండులో ౧౫ లక్షల హెక్టర్లు, జెకోస్లోవేకియాలో ౪౦ లక్షల హెక్టర్లు స్వల్పభూస్వామ్యములుగా ప్రభుత్వము మార్చినది. హంగేరీ యుగోస్లేవియాలోగూడ ఇట్లే. అరకముగ లాటికారయుగుజమీనువిస్తీర్ణము [illegible] బడినది. తర్వాతవిస్తీర్ణమునన్నగిల్లయకుండుటకయి దానాధీన విక్రయాలపట్టున ప్రభుత్వపుసమ్మతిని బడయుట సొంతదారులవిధి. ఇవ్విధమున భారతీయప్రభుత్వమేల చేయరాదు? చేసినవ్యవసాయము నవనికొనసాగించి జాతీయాభ్యుదయమునకును. తనూతనముల ప్రభుత్వప్రోత్సాహమునకు గూడ కారణమయ్యెడిగదా! చీలికవాలికలైన పొలములను ఏకముఖమునకుదెచ్చుటకు ప్రభుత్వముధనముసేకరించి చవుకవడ్డీలకిచ్చుటచే పాలాలమార్పుకొనుటవలనవేగాక ఇటలీలోని కర్తృకివిధుకోఆపరేటివు సంఘాలమూలమున సామురాయక వ్యవసాయపద్ధతిని జారీలోనికిదేవకును. మనదేశముగొంచిసేద్యము ననుసరించినవి ఇటలీకలెక్టివిస్టు విధానము ఆనూతనమున వ్యవసాయమువెచ్చాలుతగ్గించుటకేగాక నూతన విధానమునవలంబించుటకు అనుకూలమేర్పడుచున్నది. మరి యీవ్యవసాయదారుల ఆర్థికజీవనమంతయు సహకారసంఘముద్వారా నిర్వహింపబడుటచే రయితుల మనస్తత్వాన్ని మార్పుటయు సుకరము.

ఇట్లుచేయసంకల్పించినచో మనపర్కారువారికిది మహాత్కార్యము గాదు. కానిఆసంకల్పమేమనవారలకలుగవిది అప్పులదీర్పువిషయమయిన మదరాసుశాసనసభలో శ్రీ టి. రామలింగం శెట్టిగారు ప్రతిపాదించినబిల్లుపరిష్కరణాకాపవము లనుపట్టికలి ప్రభుత్వవర్తనవినిదర్శనము. మరలఒకసంవత్సరము కవ్వలవాయిదాపడినది దినాటిక్కుబతుకోచానో చూతాము నెడదప్పకతప్పదేలేదు. అమెరికా ప్రభుత్వము రయితులకు అప్పుదీర్చుకొనుటకు కోట్లకొలది ఘాలరు ౪౨/౦ వడ్డితో యిచ్చినది. బౌరవ్ ఫూర్ జమీందార్లు తవరయితులనుదన్ని [illegible] నుండిదిబ్బిచ్చి సర్కారుకుశిస్తు తగినదుటమేగాక ఇవ్వాల్లా [illegible] ప్రజలచేత [illegible] భారమునుండిరక్షించినారు. డెన్మార్కులో ప్రమఖ్యము నూరెండ్లవాయిదాతో దీర్ఘకాలము వాయిదాలప్పులనిచ్చుచున్నది. జర్మనిలో ఉ౦నుండి౨౦ యేండ్లు. ప్రాంసులో ౫౦నుండి ఉ౦యేండ్లువాయిదా. ఇట్లు సముచితరీతిదీర్ఘకాలపుఅప్పులు రయితులకిచ్చుచుండ మనసహకార సంఘాలలో ౫ లేక౧౦ యేండ్లువాయిదా. అప్పుమొత్తము ఏఅల్పస్వల్పమో లాండుమార్టుగేజిబ్యాంకులో ౨౦ యేండ్లువాయిదాపున్న వడ్డీరేటుయెక్కువ. ఆవిధులన్నిటికిని సమాదానముకుదుర్చుట మికష్టము. కానియీబ్యాంకుయయ్యగల మొత్తము సముద్రములో ఒకబిందుమక్క.

సహకారోద్యమము ఆరంభింపబడినది. సొంతసేద్యము చేయుచుయుగులబడుచున్నారు. [illegible] రయితులబూనిహీనకయానకు పట్టణస్వాములకు విక్రయించుట [illegible] రవతాసముగనత్యన్నారు. [illegible] నరిదయు [illegible] ఫలింపలేకపోవుటవల్లను. కొన్ని యెడల [illegible] గలనిరనరమలవిచారకరము. సహకారసంఘాలలో [illegible] సంఘాలగానో లేకయిటలీకలెక్టివిస్టు సంఘాలగానో మార్పులకయిన వాయిదాలలో బాకీతీర్చుకొనవిధానము

వేగాక సభ్యులఆర్థికజీవనసర్వమునుసంఘమేనడపవాలిన ప్రాక్యములనేర్పాట్లు చేయజాలకపోయినచో సాహుకారులకన్న సహకారమేరయితులనెత్తినరాళ్ళువేసినదను నిందకుగురియగుట తప్పనిసరి.

వ్యవసాయాభివృద్ధికి నిటవసతిగలగింపుట ప్రభుత్వధర్మమని వెనుకచెప్పనక్కరలేదు. ప్రభుత్వపుశ్రద్ధకు తుంగభద్రా ప్రాజెక్టుగొప్పప్రమాణము. ౩౦ యేండ్లుగడచినా ఇంకా ప్రాజెక్టునిర్ధారణము అంతరిక్షమునరూపమాత్రకములలేక ఆల్లాడుచున్నది. ప్రజాసమితిచే నియోజింపబడని కార్యనిర్వాహకవర్గము ప్రభుత్వముగనుక ప్రజలనెల్లరక్షించుటే ప్రధానధర్మమని వారుతలంపలేదు. ఆర్థోత్పత్తికారణులయిన కర్షకుల అభివృద్ధికి వలయుకార్యకలాపము నిర్వహింపకయున్న [illegible]వలుగబోవుఅదృష్టము వకప్రభుత్వమే బాధ్యతవహింపవలసియున్నది.


రయితులఅభ్యుదయము జాతీయాభ్యుదయము. విశ్వమానకల్యాణకారణమును, జనకచక్రవర్తి. తానాదర్శనముచే నాగలిబట్టి „అన్నంబ్రహ్మేతివ్యజానాత్” అనుఉపనిషద్వాక్య పరమార్థమును ప్రపంచమునకు మొదటిసారిభారతీయులకు [illegible] తరమునబోధించివాడు. మానవకోటిజీవితమును పోషించుపవిత్రధర్మము రయితుధర్మముకనుక నేడునమహాపిశ్వమూర్తి గాంధీజీ ప్రభుత్వ ముక్కుపూజింపబడుటలో తెలుసుకొనుచున్న యేసుక్రీస్తు పలికినప్రధానసూక్తి „Eat thy breab in the sweat of thy faec.”యనునది కష్టపడియే ఆహారమును భుజింపుమని చెమటూడ్చికష్టముచేయు రయితులు, పైకికనితప్పక అనుదినమాచరించుధర్మమిది! నేడుభారతీయుహ్యదయసింహాసనమున ప్రేమసామ్రాజ్యమును ఏలుచున్న గాంధిమహాత్ముమూర్తిలోకానికి చాటిచెప్పుచున్న సత్యధర్మమును ఇదియే.

అమహాత్ముని ఆజ్ఞలతలదాల్చి తమసర్వస్వమర్పించి మానవసేవచేయుచుండు జాతీయవీరులు ధన్యులు. పూజనీయులు, రైతాంగమున అణగియుండినజ్వాలల ప్రజ్వరింపజేసి స్వశక్తిసామర్థ్యముల వికసింపజేసినఆచార్యరంగాప్రభృతులు రైతుసేవకులు. వందనీయులు.

పూజనీయులయిన రయితుసోదరులారా! మీశక్తులనెల్ల కేంద్రీకరించి పజ్జ్వలింపించినచో భవదీయసంకల్పము సిద్ధించునుటతధ్యము. చరచెను భారతీయమును నిజవెలసాడియున్న త్యాగమూర్తిమీరు: [illegible] ముతపస్సులు, [illegible]గాన్ని సాధించుచున్న కర్మనిష్ఠులుమీరు ఆజేయులు [illegible]. అసాధ్యమునుసాధ్యము చేయగలశక్తిగలవారు. కావలసినదిఒక్కటే; సంఘీభావము-దృఢసంకల్పము, ఆమహనీయ [illegible] అనేకుహిమాద్రుల పద్యంను నాశనము [illegible] మీశక్తి పజ్జ్వలించుచుండునట్లు [illegible] ప్రపంచమును ఆలకించి [illegible] మానవకల్యాణమునకు [illegible] ప్రవాహంచెదరుగాక.

—

అత్యుత్తమమైన పెట్టెకెమెరా రూ. ౨-౧-౨-౦ లకుమాత్రమే.



ఇప్పుడు అమ్మబడుచుండు కెమెరాల నన్నిటినిపోటీచేయగల క్రొత్త కెమెరాపోటోగ్రాఫు విద్యనువ్యక్తులో సేర్పనోగారా [illegible] మంచికెమెరా. [illegible] ప్లేట్లు, [illegible] [illegible]. [illegible] ముఖలను సంపూర్ణ [illegible]లతో, [illegible] రూ. ౨-౧-౨-౦ లు [illegible] ఒక్కసారి [illegible] టప్పాఖర్చులు. [illegible] ధరవాసను. [illegible] యునైటెడు ట్రేడింగ్ కంపెనీ పోస్టుబాక్సు, నెం. [illegible], కలకత్తా

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు
సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము రు ౧౦,౦౦,౦౦౦
(ఇది వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినది)

జారీచేయబడిన మూలధనము	రు ౧,౫౧,౦౦౦
చందావేయబడిన మూలధనము	రు ౧,౩౯,౬౦౦
వసూలుచేయబడిన మూలధనము	రు ౧,౧౭,౩౯౦
ప్రస్తుతము జారీచేసిన మూలధనము	రు ౭,౪౯,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	రు౧౦
అల్లాటుమెంటుచేసిన మూడునెలలలోగా యివ్వవలసినమొత్తము	రు౨౦
తరువాత ఆరునెలలలోగా యివ్వవలసినది	రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో చేరబడునట్లు గా చేయటకును, ఆంధ్రదేశమందంతటనూ యింకను ముఖ్యపట్టణములలోను బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనగోరుచున్నాము.

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

[illegible]

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛృల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-8-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కాల్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము తూర్పుబజారు
హైదరాబాదు (దక్కన్).

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనలు వేయించి మీ వ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు: "మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 Reg. No. M. 2135

STAMP

25

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy